ఆంధ్రజ్యోతి


20

www.andhrajyothy.com

నిజామాబాద్

ANDHRAJYOTHY

ఆదివారం 20 ఆగస్టు 2017





జిల్లా జలమయం

జలమయమైన నగరంలోని హైదరాబాద్ రోడ్డు

...వివరాలు లోపలి పేజీల్లో

వర్షం హర్షం





- జిల్లాలో రోజంతా జోరు వాన
- ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన వర్షం
- వర్షాకాలంలో పెద్ద వర్షం ఇదే తొలిసారి
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- రైతుల్లో చిగురించిన ఆశలు
- ఖరీఫ్ పంటలు చేతికొచ్చే అవకాశం
- పెరగనున్న భూగర్భ జలమట్టం


జిల్లా జలమయమైంది. వర్షాకాలం మొదలైన రెండున్నర నెలల తర్వాత తొలిసారిగా శనివారం జిల్లా అంతటా ఎడతెరిపి లేని వర్షం కురిసింది. ఉదయం ప్రారంభమైన వర్షం రాత్రి వరకూ కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా 12 మి.మీ. వర్షపాతం నమోదైంది. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ వర్షం పడడంతో రైతాంగంలో ఉత్సాహం నెలకొంది. సాధారణ వర్షపాతానికి మించి ఒకేరోజు పడడంతో పంట పొలాల్లో నీళ్లు నిలిచాయి. దీంతో ఖరీఫ్‌లో వేసిన పంటలు ఇక చేతికొస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఈ వర్షంతో భూగర్భజలాలు సైతం పెరిగే అవకాశం ఉందని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు ఇదే రీతిలో జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

బీజేపీలోకి వలసల వెల్లువ

- భారతీయ జనతా పార్టీలోకి వలసలు మొదలయ్యాయి
- పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటనలో భారీగా చేరికలు ఉంటాయి
- జిల్లా నుంచి కూడా సీనియర్ నేతలు పార్టీలో చేరే అవకాశం
- వచ్చే రెండేళ్లలో రెండుకోట్ల మంది నిరుద్యోగులకు ఉపాధి


: కేంద్ర కార్మిక శాఖ మంత్రి దత్తాత్రేయ

7



రహదారులు ఛిద్రం

- అంతర్రాష్ట్ర రహదారిపై అడుగడుగునా గుంతలే..
- సాలూరక్యాంప్, నాగన్‌పల్లి నుంచి బోధన్ వరకు అధ్వానంగా రోడ్డు
- ఇసుక లారీలు, టిప్పర్లతో ధ్వంసమవుతున్న రహదారులు
- మంజీరలో కొనసాగుతున్న 'మహా' ఇసుక క్వారీలే కారణం
- ఇసుక ఓవర్ లోడ్‌తో ధ్వంసమవుతున్న రోడ్లు
- పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు -2



గుంతలమయమైన సాలూర ప్రధాన రహదారి

- త్వరలో రాష్ట్రంలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తాం
- శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి
- ఇప్పటి వరకు 16వేల మందికి ఉద్యోగాలు లభించాయి

యువత ఉపాధి కోసమే జాబ్ మేళాలు

- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో మాజీ ఎమ్మెల్సీ, ఈఎస్ఐ స్టాండింగ్ కమిటీ సభ్యుడు దిలీప్‌కుమార్ వెల్లడి

......వివరాలు 2లో

ఇంటర్వ్యూ
Interview



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

నిరుద్యోగుల ఉపాధి

కల్పనకే జాబ్‌మేళాలు



● దిలీప్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోయాయి. ప్రైవేటు ఉద్యోగాలు ఎక్కువగా ఉన్నాయి. నిరుద్యోగులకు ఉపాధి కోసమే ఈ జాబ్ మేళాకు రూపకల్పన చేశాం. వారి వివరాలను పోర్టల్‌లో ఉంచుతాం. స్కిల్ ట్రెయినింగ్ ఇస్తాం. అర్హులైన వారికి ఈ మేళాల ద్వారా ఉద్యోగాలు వస్తున్నాయని మాజీ ఎమ్మెల్సీ, ఈఎస్‌ఐ స్టాండింగ్ కమిటీ సభ్యులు కె.దిలీప్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. *(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)*

ఆంధ్రజ్యోతి: మాజీ ఎమ్మెల్సీగా ఉన్న మీరు ఈ జాబ్‌మేళాకు ఎలా రూపకల్పన చేశారు?

దిలీప్‌కుమార్: తెలంగాణ ఏర్పడింది. ఇప్పటి వరకు ఐదున్నర వేలకు మించి ఉద్యోగాలు భర్తీ కాలేదు. నోటిఫికేషన్ వచ్చిన పోస్టులు భర్తీ కావడం లేదు. వివిధ కారణాలతో ఆగి పోతున్నాయి. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉన్నారు. టెన్త్ నుంచి పీజీ వరకు, ఇంజనీరింగ్ నుంచి ఇతర వృత్తివిద్య కోర్సులు చదివిన వారు ఉన్నారు. వీరందరి కోసం జాబ్ మేళా నిర్వహిస్తే బాగుంటుందని ఆలోచనతో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయకు తెలిపాను. ఆయన సలహా మేరకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నాం. వందలాది కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయి. అర్హతలు ఉన్న వారికి ఉద్యోగాలు ఇస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎన్ని మేళాలు నిర్వహించారు?

దిలీప్‌కుమార్: రాష్ట్రంలో నిజామాబాద్‌తో కలిపి మొత్తం 6 మేళాలు నిర్వహించాం. ఈ మేళాలకు వేలాది మంది నిరుద్యోగులు వస్తున్నారు. మొత్తం 6 మేళాల్లో 75వేల మంది వచ్చారు. వీరిలో 16వేల మందికి ఇప్పటి వరకు ప్రైవేటు కంపెనీలో ఉద్యోగాలు లభించాయి. మిగతా వారికి వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తాం. అవసరమైన కంపెనీలు వారికి నేరుగా సమాచారం ఇచ్చే విధంగా పోర్టల్‌ను రూపకల్పన చేశాం. వారి వివరాలన్నీ నమోదు చేసుకున్నాం. ఆయా కంపెనీలు నిరుద్యోగులకు సమాచారం అందే విధంగా ఈ ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పోర్టల్‌లో ఎలా నమోదు చేసుకోవాలి?

దిలీప్‌కుమార్: జాబ్‌మేళాకు వచ్చేవారి వివరాలన్నీ నేషనల్ క్యారియర్ సర్వీస్ పోర్టల్‌లో నమోదు చేస్తాం. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లు కూడా నిరుద్యోగుల వివరాలను ఈ పోర్టల్‌లో అనుసంధానం చేస్తుంది. ఈ పోర్టల్ వివరాల ప్రకారం ఆయా కంపెనీలు సీఆర్‌ఎస్ కింద ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఉద్యోగాలను ఇస్తాయి. తమకు అవసరమైన వారి వివరాలను ఈ పోర్టల్ ద్వారా తీసుకొని ఉద్యోగాల్లో అవకాశాలు కల్పిస్తారు. రానివారికి వివిధ సంస్థల ద్వారా వారి అర్హతలను బట్టి శిక్షణ ఇస్తాం. ఆ శిక్షణ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కింద నిధులు మంజూరు చేస్తుంది. వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలను ట్రైనింగ్ సెంటర్ వారే కల్పిస్తారు.

ఆంధ్రజ్యోతి: శిక్షణ తీసుకున్న వారు స్వయం ఉపాధివైపు వెళ్తే ఎలాంటి సహకారం అందిస్తారు?

దిలీప్‌కుమార్: శిక్షణ తీసుకున్నవారు స్వయం ఉపాధి వైపు మళ్లితే ముద్ర బ్యాంక్ ద్వారా వారికి నిధులను అందిస్తాం. స్వయం శక్తిగా ఎదిగే విధంగా చూస్తాం. ఆయా రంగాల్లో ముందుకు పోయే విధంగా ఏర్పాట్లను చేస్తున్నాం. వికలాంగుల కోసం కూడా ప్రత్యేకంగా ఈ పోర్టల్‌లో నమోదు చేస్తున్నాం. కేంద్ర రిహాబిలిటేషన్ శాఖ ద్వారా వారికి సరైన శిక్షణ ఇవ్వడంతో పాటు సంవత్సరంలోపు ఉద్యోగం కల్పించే విధంగా ఏర్పాట్లను చేస్తాం. అన్ని ప్రై వేటు కంపెనీలో వారి కోటా ప్రకారం ఉద్యోగాలు వచ్చే విధంగా ఆ శాఖ అధికారులు చూస్తారు.

ఆంధ్రజ్యోతి: మళ్లీ మేళా ఎక్కడ నిర్వహిస్తున్నారు?

దిలీప్‌కుమార్: ఈసారి సింగరేణి కార్మికుల పిల్లల కోసం ప్రత్యేకంగా జాబ్‌మేళాను గోదావరి ఖనిలో సెప్టెంబర్ 9న నిర్వహిస్తున్నాం. కార్మికుల పిల్లలకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు కూడా కార్మిక శాఖ ద్వారా ఏర్పాట్లు చేస్తున్నారు. సింగరేణిలో ఉద్యోగ కల్పన తగ్గింది. డిపెండెంట్ ఉద్యోగాలు కూడా ఆగిపోయాయి. వారి పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఇతర రంగాల్లో ఉపాధి కల్పించేందుకే అక్కడ మేళా నిర్వహించాం.

ఆంధ్రజ్యోతి: మాజీ ఎమ్మెల్సీ అయిన మీరు ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ మేళాలను ఏ ఉద్దేశంతో నిర్వహిస్తున్నారు?

దిలీప్‌కుమార్: రాజకీయాల్లోకి రాకముందు అధికారిగా పనిచేశాను. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పనిచేశాను. నిరుద్యోగులను రాష్ట్ర వ్యాప్తంగా చూస్తున్నాను. వారికి చేతనైనా విధంగా సహాయం చేసేందుకే ఈ మేళాలను నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని కంపెనీలను మేళాలకు వచ్చే విధంగా చూస్తున్నాం. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు రాకున్నా తనవంతు సహాయంగా ప్రైవేటు ఉద్యోగాలైన వచ్చేందుకు కృషి చేస్తున్నాను. ఆరు మేళాలలో సుమారు 16వేల మందికి ఉద్యోగాలు రావడం మర్చిపోలేనిదని ఆయన తెలిపారు. మరిన్ని మేళాలు నిర్వహించి ఎక్కువ మందికి ఉపాధి వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. ఈ మేళాలు నిర్వహించడంలో తాను సహాయం చేస్తున్నానే తప్ప ఎలాంటిది ఆశించడం లేదని తెలిపారు. ఈఎస్‌ఐ సభ్యునిగా కార్మిక శాఖ తరపున కోఆర్డినేట్ చేస్తున్నానని ఆయన తెలిపారు.

ఛిద్రమవుతున్న రహదారులు



గుంతలమయంగా బైపాస్ రోడ్డు..

బోధన్‌రూరల్: మంజీరాలో కొనసాగుతున్న ఇసుక క్వారీలతో రహదారులన్నీ చిద్రమవుతున్నాయి. ఎటు చూసిన రోడ్లు గుంతలతో దర్శనమిస్తున్నాయి. మహా రాష్ట్ర ఇసుక క్వారీల నుంచి రోజు వందలాది ఇసుక లారీలు, టిప్పర్లు బోధన్ మీదుగా నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్ ప్రాంతాలకు ఇసుకతో తరలివెళ్తుండటంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. బోధన్ మండలం సాలూర, సాలూరక్యాంప్, నాగన్‌పల్లి బోధన్ వరకు సుమారు 10కిలో మీటర్ల వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. అంతర్రాష్ట్ర రహదారి అయినప్పటికీ అడుగడుగున గుంతలతో దర్శనమిస్తుంది. ఓ వైపు ఇసుక లారీలు, మరో రోడ్డు పొడువున గుంతలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారాయి. అడుగడుగున ఏర్పడిన గుంతలతో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర చిన్న వాహనాలు ఈ రోడ్లపై రాకపోకలు సాగించాలంటే భయపడాల్సిన పరి స్థితులు ఏర్పడ్డాయి. ఇసుక వాహనాల ఓవర్‌లోడ్ కారణంగా రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బైపాస్‌మార్గం ద్వారా రాకపోకలు సాగించాలంటే అర చేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇసుక లారీలతో రోడ్లన్నీ చిద్రమెన ఆర్ అండ్‌బీ అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెబుతూ రెండేళ్లుగా ఊరిస్తూ వస్తున్నారు. వారం రోజుల క్రితం సాలూరక్యాంపు వద్ద ఇసుక లారీ, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో 20మంది ప్రయాణికులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆదివారం నాగన్‌పల్లి వద్ద రెం డు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఇలా ని త్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇసుక లారీలు, చిద్రమైన రోడ్లకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

మూడు కాళ్లతో..

మొక్కవోని ఆత్మవిశ్వాసంతో..



రెండు కాళ్లతో వెళ్తున్న వానరం



చెట్టును ఎక్కే ప్రయత్నం చేస్తున్న వానరం



పర్యాటకులు ఇచ్చిన స్నాక్స్ తింటున్న దృశ్యం

అలీ సాగర్ అటవీ ప్రాంతంలో రిజర్వాయర్‌ను శనివారం సందర్శించిన పర్యాటకుల మధ్య ఓ వానరం మూడు కాళ్లతో, మొక్కవోని ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేసి సందడి చేసింది. రెండు కాళ్లతో పరుగెత్తుకుంటూ పర్యాటకుల వైపు వెళ్తూ వారు ఇచ్చిన స్నాక్స్ తింటూ విన్యాసాలు ప్రదర్శించింది. అనంతరం పక్కనే ఉన్న వేపచెట్టును మూడుకాళ్లతో పాకుతూ ఎక్కేందుకు చేసిన ప్రయత్నాలు అక్కడి పర్యటకులను ఎంతో అబ్బురపరిచాయి. - ఫొటోలు : అబ్బులు, ఎడపల్లి

ఆధ్యాత్మికం

సమర్థ రామదాసుచే స్థాపించబడిన తుంగిని హనుమాన్ మందిరం



హనుమాన్ మందిరం

నవీపేట: మరాఠయోధుడు ఛత్రపతి శివాజీ గురువైన సమర్థ రామదాసు చేతుల మీదుగా సుమారు 600 సంవత్సరాల క్రితం మండలంలోని తుంగిని హనుమాన్ మందిరాన్ని నిర్మించినట్లు పూర్వీకులు చెబుతారు. తుంగిని గోదావరి ఒడ్డున ఉన్న హనుమాన్ మందిరంలోని ఆంజ నేయస్వామిని కొలిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. తుంగినిలోని హనుమాన్ మందిరం సమీపంలో ఉన్న గోదావరినదిలో విశాలమైన బండరాయి ఉండటంతో ఇక్కడ భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి అనువుగా ఉంది. 2015సంవత్సరంలో నిర్వహించిన గోదావరి పుష్కరాలలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 18లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరి ంచారు. ఇప్పటికీ ప్రతి అమావాస్యరోజు నిజామాబాద్‌లోని మర్వాడిసంఘం, తుంగిని గ్రామాభివృద్ధికమిటీ ఆధ్వర్యం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరు గుతుంది.

లీడర్ వాయిస్

మూడు సంవత్సరాల నుంచి ప్రోత్సాహం కరువు



● సుజాత సూర్యవంశీ, దివ్యాంగుల సంఘం జాతీయ నాయకురాలు

బోధన్‌టౌన్: దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రోత్సహకాన్ని గత మూడు సంవత్సరాల నుంచి అందించకపోవడం సరికాదు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రోత్సహకాలను అందించకపోవడం దివ్యాంగుల పట్ల ప్రభుత్వం ఎంతటి కృషి చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం భర్తీ చేస్తున్న బ్లాక్‌లాగ్ పోస్టులలో అనర్హులను నియమిస్తున్నారు. అర్హులైన వారికే బ్లాక్‌లాగ్ పోస్టులను కేటాయించాలి. సదరం క్యాంపులలో దివ్యాంగులకు ధ్రువీకరణపత్రాలను జారీ చేయడంలో వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దివ్యాంగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

పోలీస్ స్టేషన్ వద్ద మహిళల ఆందోళన

● విడాకులు పొందిన మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ ● పోలీసులు పట్టించుకోలేదని ఆందోళన



ముప్కాల్ పోలీస్ స్టేషన్‌లో బైఠాయించిన మహిళలు

బాల్కొండ: భర్త నుంచి విడాకులు పొందిన మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ముప్కాల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజశ్రీకి ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌కు చెందిన బాలరాజ్‌తో రెండేళ్ల కిందట వివాహం జరిగింది. కొంతకాలం సాఫీగానే సాగిన వీరిరువురి మధ్య విభేదాలు చోటుచేసుకోవడంతో ఇరువర్గాల పెద్దల సమక్షంలో విడాకులు తీసుకున్నారు. ఈ మేరకు కట్నంగా తీసుకున్న డబ్బును సదరు రాజశ్రీకి ఇచ్చేందుకు బాలరాజ్ అంగీకరించాడు. ఒప్పందం ప్రకారం కట్నం డబ్బు తిరిగివ్వాలని పలుమార్లు అడిగినా ఆతను నిరాకరించడంతో బాధితురాలు మహిళా సంఘాలను ఆశ్రయించింది. దీంతో టీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వనజ ఆధ్వర్యంలో వందమంది మహిళలు తాళ్లరాంపూర్‌లో ఆందోళన చేసేందుకు ప్రయత్నించగా, ముప్కాల్ పోలీస్‌స్టేషన్‌లో సమస్య పరిష్కరిస్తామని పోలీసులు చెప్పడంతో వారు అక్కడికి వచ్చి బాధితరాలికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఉదయం నుంచి పోలీస్ స్టేషన్‌లో పడిగాపులు గాసినా తమను ఏఒక్కరూ పట్టించుకోలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం చేసే వరకు ఆందోళన విరమించబోమని హెచ్చరించడంతో ఎస్ఐ విజయ్‌నారాయణ్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. ఆర్మూర్ రూరల్ సీఐ నరసింహస్వామి వచ్చి మహిళలతో మాట్లాడి, ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో మహిళలు అందోళనను విరమించారు.

‘ప్రతీ ఒక్కరి జీవితంలో కంప్యూటర్ భాగమైంది’



ఈ-లెర్నింగ్ శిక్షణలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి: మానవాళి మనుగడలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరైందని, ప్రతీఒక్క ఉపాధ్యాయుడు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగివుండాల్సిన అవసరం ఎంతైనావుందని జిల్లా విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-లెర్నింగ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ భవనంలో ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాల్లో ప్రతీఒక్కరి భాగస్వామ్యం కూడా అవసరమని, ఇలాంటి శిక్షణల ద్వారా చురుకైన పాత్ర పోషించే అవకాశముంటుందన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కూడా కంప్యూటర్‌లోని మెలకువలను నేర్చుకోవాల్సిన అవసరముందన్నారు. దేశవ్యాప్తంగా 75వేల మందికి శిక్షణ ఇస్తుండగా, నిజామాబాద్ జిల్లాలో మూడొందలమంది ఉపాధ్యాయులున్నారన్నారు. నేర్చుకున్న శిక్షణ అంశాలు గ్రామీణ స్థాయి ఉపాధ్యాయులకు వివరించి ప్రభుత్వ పథకాలు పేదల దరి చేరేలా చూడాలన్నారు. విద్యావ్యవస్థలో మరిన్ని మార్పులు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో రాములు, ఎన్ఐసీ మేనేజర్ కార్తీక్, డీఆర్పీ లక్ష్మీనాభం, జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాల్లో రాష్ట్రస్థాయి రికార్డు

● ఉభయ జిల్లాల వృత్తి విద్యాశాఖాధికారి ఒడ్డెన్న

బోధన్ టౌన్: బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రవేశ సంఖ్యలో రాష్ట్రస్థాయి రికార్డు సాధించిందని ఉభయ జిల్లాల వృత్తివిద్యాశాఖాధికారి దాసరి ఒడ్డెన్న స్పష్టం చేశారు. కళాశాలలో 1001మంది విద్యార్థులు ప్రవేశాలు పొందడంతో కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ కళాశాలలో కూడా వెయ్యిమంది ప్రవేశాలు పొందలేదని, బోధన్ జూనియర్ కళాశాలలో వెయ్యికి పైగా ప్రవేశాలు రావడం హర్షణీయమన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రవేశాల సంఖ్యను మరింత పెంచుతామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ్, అధ్యాపకులు ప్రవీణ్, ప్రకాష్, శ్రీనివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

‘సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి’

డిచ్‌పల్లి: ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఈ వ్యాధుల పట్ల గ్రామాల కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణమూర్తి ఆదేశించారు. నడిపల్లి సచివాలయాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు రెండురోజులకోసారి రక్షిత మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలన్నారు. అంతేకాకుండా మురికి కాలువల్లో ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. పంచాయతీ కార్యదర్శులు సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాస్, పంచాయతీ ఈవో లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

టీయూ పరిధిలోకి నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోకి నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ కళాశాలలను ఏర్పాటుచేసే విధంగా తెలంగాణ ఉన్నత విద్యాశాఖ మంత్రి కడియం శ్రీ హరి శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం చాలా చారిత్రాత్మకమైనదని వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ సాంబయ్య ఆంధ్రజ్యోతితో చెప్పారు. చాలా రోజుల తర్వాత విశ్వవిద్యాలయానికి నిర్మల్, ఆదిలాబాద్ కళాశాలల ఏర్పాటును అంగీకరించడం శుభపరిణామమని, దీనిద్వారా యూనివర్సిటీ నాలుగు జిల్లాల పరిధిలోకి చేరుతుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ఇంజనీరింగ్ కోర్సులను కూడా విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు చేకూరుతుందని వీసీ అన్నారు.

బైక్ అదుపు తప్పి యువకుడి దుర్మరణం

ధర్పల్లి: మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు దుర్మరణం పాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక వైన్స్ వద్ద తాను నడుపుతున్న బైక్ అదుపుతప్పడంతో ఇమ్రాన్ అనే వ్యక్తికి గాయాలై తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడే పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. ఇమ్రాన్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సారెస్పీకి వెయ్యి క్యూసెక్కుల వరద నీరు



ఎస్సారెస్పీలో నీటి నిల్వ

మెండోర: శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు స్వల్పంగా చేరుతుంది. ప్రాజెక్టులోకి శనివారం వెయ్యి క్యూసెక్కుల వరద నీరొస్తుందని ఏఈఈ మహేందర్ తెలిపారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని, జూన్ ఒకటో తేదీనుంచి ప్రాజెక్టులోకి 1.592 టీఎంసీల నీరు వచ్చిందన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు (90 టీఎంసీలు) కాగా, శనివారం సాయంత్రానికి 1054.90 అడుగుల నీటి నిల్వ ఉందని తెలిపారు.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●

	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,054.90	90.31	9.214	1,000	50
నిజాంసాగర్	1,405.00	1,380.10	17.5	1.310	0	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,300
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,900
వెండి	10 గ్రాములకు	రూ. 425

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఆనందో బ్రహ్మ- 11.00, 7.30.
జయ జానకీ నాయక - 4.30
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.15.
స్క్రీన్ 2 - జయ జానకీ నాయక - 10.40, 07.20
ఆనందో బ్రహ్మ - 01.25.
ఫిదా - 04.20.
టాయిలెట్ (హిందీ) - 10.20
స్క్రీన్ 3 - నేనే రాజు-నేనేమంత్రి -10.40, 7.15.
లై - 1.30, 10.10
పార్టిటెన్ 1947 (హిందీ)- 4.20

- నిజామాబాద్ అర్బన్

హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీవైఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

రైతులకు అందుబాటులో సబ్సిడీ గడ్డి విత్తనాలు



డాక్టర్ లక్కం ప్రభాకర్, మండల పశు వైద్యాధికారి, నందిపేట

ఆంధ్రజ్యోతి: ఏరకమైన గడ్డి విత్తనాలు సబ్సిడీపై ఇవ్వనున్నారు?

డాక్టర్: అడ్వాంట కంపెనీకి చెందిన న్యూట్రిఫీడ్ రకం గడ్డి విత్తనాలు.

ఆంధ్రజ్యోతి: సబ్సిడీ ఎంత? రైతులు ఏ మేరకు డబ్బులు చెల్లించాలి?

డాక్టర్: 75 శాతం(రూ.217) సబ్సిడీ పోను 25 శాతం అంటే రూ.72 చెల్లిస్తే సరిపోతుంది.

ఆంధ్రజ్యోతి: ప్యాకెట్ బరువెంతా? రైతులు ఎలా పొందాలి?

డాక్టర్: ఒక్కోక్క ప్యాకెట్ బరువు 500 గ్రాములు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్‌తో నగదు చెల్లించాలి.

ఆంధ్రజ్యోతి: గడ్డి విత్తనాలు ఎక్కడ పొందాలి?స్టాకు ఎంత ఉంది?

డాక్టర్:మండల పరిషత్ కార్యాలయం వెనుకాల ఉన్న నూతన పశువైద్యశాలలో విత్తనాలు పొందవచ్చు. 200 ప్యాకెట్లు మాత్రమే.

ఆంధ్రజ్యోతి: న్యూట్రిఫీడ్‌కు ఇతర గడ్డి విత్తనాలకు తేడా ఏమిటి?

డాక్టర్: మిగతా వాటితో పోల్చితే ఇందులో పోషక విలువలు ఎక్కువ.

ఆంధ్రజ్యోతి: ఎప్పుడు కోతకు వస్తుంది? ఎప్పటి వరకు కోసుకోవచ్చు?

డాక్టర్:45 రోజులకు కోతకు వస్తుంది. 12 నెలల నుంచి 18 నెలల వరకు గడ్డిని కోసుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి:ఇంకా లాభాలు ఏమిటీ?

డాక్టర్: పశువులు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా పాడి దిగుబడి గణనీయంగా పెరుగుతుంది.

-నందిపేట

లెన్స్ స్టోరీ

పందుల స్వైర విహారం



నందిపేట మండల కేంద్రంలో పందుల సంతతి రోజురోజుకు పెరిగిపోతోంది. చెత్తా, చెదారం, మురికి నీరు ఉన్న చోట పందులు స్థైర్య విహారం చేస్తున్నాయి. ప్రధాన కూడళ్లలో పందులు ఉండడంతో ఆ ప్రాంతం దుర్గంధం వెదజల్లుతోంది. పంచాయతీ పాలక వర్గం స్పందించి పందుల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

-నందిపేట

నరకప్రాయంగా నందిపేట రోడ్డు

జర దేఖో!!



ఆర్మూర్ బైపాస్ రోడ్డు పక్కనే నిలిచిన మురికి నీరు



నందిపేట-నిజామాబాద్ మెయిన్ రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

- రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు
- మురికి కుంటలుగా మారిన ప్రధాన కూడళ్లు
- సర్కస్ ఫీట్లు చేస్తున్న పాదచారులు
- బైపాస్ రోడ్డు పూర్తి చేయాలని గ్రామస్థుల డిమాండ్

నందిపేట: నందిపేట మేజర్ గ్రామ పంచాయతీ. మండలంలోని ప్రతీ గ్రామం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంది. ప్రతీ కాలంలో వేల ట్రిప్పుల పంటల ధాన్యాలను ఇతర మండల, జిల్లాలకు తరలిస్తారు. ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్లు మాత్రం బాగాలేవు. రెండు రోజుల పాటు కురుస్తున్న వర్షాలకు నందిపేటలోని మెయిన్ రోడ్డు, ఆర్మూర్ బైపాస్ రోడ్లు చిత్తడిగా మారాయి. ముందే పెద్ద పెద్ద గుంతలతో ఉన్న రోడ్లలో వర్షం నీరు చేరి అవికాస్త మరింత పెద్దవిగా తయారైనాయి. వాటి నుంచే పెద్ద పెద్ద వాహనాలు అధిక లోడులతో పోవడంతో చిన్న చిన్న కుంటలను తలపిస్తున్నాయి. నందిపేట మెయిన్ రోడ్డుపై అంబేడ్కర్ చౌరస్తా నుంచి మసీద్ వరకు ఉన్న బీటీ రోడ్డుపై అన్ని గుంతలే ఏర్పడ్డాయి. ఆ గుంతలలో వర్షం నీరే కాకుండా మురికి నీరు చేరుతోంది. మరి కొన్ని చోట్ల ఇళ్ల నుంచి మురికి నీరు రాగా, హోటల్ యజమానులు అదే గుంతలలో మురికి నీటిని తీసుకొచ్చి పోస్తున్నారు. అలాగే ఆర్మూర్ బైపాస్ రోడ్డు పూర్తిగా చెడిపోయింది. మొదట రోడ్డు నిర్మించి, బీటీ చేసి వదిలేశారు. సుమారు 20 సంవత్సరాల నుంచి ఆ రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదు. ఆ రోడ్డుపై నుంచి పోవాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. ద్విచక్ర వాహన దారులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారు. అయితే ఆర్టీసీ బస్‌లు, ఆటోలు బైపాస్ రోడ్డు నుంచి వెళ్లకుండా గ్రామంలోని తారు రోడ్డుపై నుంచి వెళ్తున్నారు. దీంతో గ్రామంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

బైపాస్ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి..



మండలంలో ఎక్కువ గ్రామాలు గోదావరి నది ఒడ్డునే ఉన్నాయి. ఆ గ్రామాలలో పండించిన పంటలను ఎగుమతి చేయాలంటే నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంతాలకు తరలించాలి. ఆ సమయంలో నందిపేట మీదుగానే వెళ్లాలి. మెయిన్ రోడ్డుపై ఎప్పుడు ట్రాఫిక్ ఉంటుంది. పైగా అధిక లోడుతో ఉన్న వాహనాలు గ్రామంలో నుంచి తీసుకువెళ్లడం కష్టంగా మారింది. ఒక సమయంలో రోడ్డుకు చెడిపోతున్నాయి. అందుకే పాత పెట్రోల్ పంపు నుంచి తహసీల్దార్ కార్యాలయం మీదుగా బస్ డిపో నుంచి పాతూర్ వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి.

- మగ్గిడి నాగరాజు, తెలుగు యువత జిల్లా నాయకుడు, కోమట్‌పల్లి

ప్రధాన చౌరస్తాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలి..



మెయిన్ రోడ్డుపై అంబేడ్కర్ చౌరస్తా, ఐఓబీ మధ్యలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలి. అంతే కాకుండా అక్కడ మట్టిని పూర్తిగా తొలగించి సిమెంట్‌తో ఎపుగా రోడ్డును నిర్మించాలి. అప్పుడే నీళ్లు నిలవకుండా ఉంటుంది. అలాగే ఆర్మూర్ బైపాస్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టే ముందు డబుల్ రోడ్డు నిర్మించాలి. ప్రస్తుతం మంజూరైన డబుల్ రోడ్డును గ్రామంలో నుంచి కాకుండా ఆర్మూర్ బైపాస్ రోడ్డు మీదుగా నిర్మించాలి. అక్కడక్కడ కల్వర్టులు నిర్మించాలి.

- చిన్నదొడ్ల కిషోర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు, నందిపేట

'మండల స్థాయి క్రీడా పోటీలకు సన్నద్ధం కావాలి'

ఆర్మూర్ రూరల్: వచ్చేనెలలో నిర్వహించనున్న మండల స్థాయి క్రీడలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని మండల విద్యాధికారి రాజగంగారాం అన్నారు. ఆర్మూర్‌లోని ఎమ్మార్సీలో శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారుల వయోపరిమితి, జూనియర్ , సబ్ జూనియర్, క్రీడాంశాల నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు జలందర్, కిషన్ రెడ్డి, గోపాల్, పీడీలు అలివెలి మంగ, శారద, మల్లేష్‌గౌడ్, వ్యాయమ ఉపాధ్యాయులు మునిరాజ్, దేవసుకన్య, గంగాధర్, జక్కం రాజేశ్వర్, పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

ఆర్మూర్ అర్బన్ : పోటో గ్రాఫర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణంలో టీఆర్‌ఎస్ నాయకుడు సుంకె శ్రీనివాస్ ఆధ్వర్యంలో శని వారం ఫొటో గ్రాఫర్ దినోత్సవాన్ని నిర్వహించారు. సీని యర్ పోటోగ్రాఫర్ ఉమాపతిని పూలమాల శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అబుల్ హుస్సేన్, సునీల్‌రావ్, సాయికిరణ్, ఆనంద్, రజాక్, పాల్గొన్నారు.



సీనియర్ ఫొటో గ్రాఫర్‌ను సన్మానిస్తున్న టీఆర్ఎస్ నాయకుడు సుంకె శ్రీనివాస్

రజక సంఘ భవన నిర్మాణానికి నిధులివ్వాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న రజక నాయకులు

ఆర్మూర్ రూరల్ : రజక సంఘ భవన నిర్మాణానికి నిధులివ్వాలని కోరుతూ రజక ఐక్యవేదిక ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నియోజక వర్గ స్థాయిలు భవనం నిర్మించాలని యోచనలో ఉన్నామని 10 లక్షలు మంజూరు చేయాలని కోరగా త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎంపీ, ఎంఎల్‌సీల నిధుల నుంచి డబ్బుల మంజూరు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రజకుల అభివృద్ధికి 250కోట్లు కేటాయించిందన్నారు. రజకులకు డ్రైక్లినింగ్ (అటోమెటిక్ వాషింగ్ మిషన్) వ్యక్తిగత రుణాలను అందజేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రజక ఐక్య రాష్ట్ర కన్వీనర్ మానస గణేష్ , భరత్ చంద్ర, మల్లయ్య, దమ్మన్న స్వామి ఉన్నారు.

గురడిరెడ్డి రైతు సంఘ భవన నిర్మాణానికి..

కోటార్మూర్‌లోని గురడిరెడ్డి రైతు సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సంఘ సభ్యులు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. సంఘ భవన నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేయాలని కోరగా 5 లక్షలు మంజూరు ఇస్తున్నట్టు తెలిపారు. శ్మశాన వాటికలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని , కొటార్మూర్ ను గ్రామ పంచాయతీగా ప్రకటించాలని కోరుతూ 63వ జాతీయ రహదానుంచి పెర్కిట్ రైల్వే స్టేషన్‌కు రోడ్డు ఏర్పాటు చేయాలని, రైతులు భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంపీ కవిత దృష్టికి తీసుకెళ్లి రోడ్డు మంజూరు చేసేలా చూస్తామన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉపసర్పంచ్ ఇట్టెడి నర్సారెడ్డి, కోశాధికారి ఇట్టెడి సాయ రెడ్డి, కార్యదర్శి యాల్ల గంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఇట్టెడి మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి లోక శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సంతు సేవా సాయి మహారాజ్ పుణ్యతిథి

నందిపేట: మండలంలోని ఐలాపూర్ గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ కుల గురువు సంతు సేవా సాయి మహారాజ్ పుణ్యతిథి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహతి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ శవర్, అంశాల స్వామి, జిల్లెల భాస్కర్, అరుణ్, బాల స్వామి, నందిపేట మండల అధ్యక్షుడు మామిడి నరేష్, ప్రధాన కార్యదర్శి మినుకూరి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు వాసరి దాసు, సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు

నందిపేట: మండల కేంద్రంలోని రాజానగర్ దుబ్బా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శనివారం మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై వివరించారు. మీజిల్స్, రూబెల్ల టీకాల గురించి తెలిపారు. టీకాలు వేసుకునే పద్ధతుల గురించి వివరించారు. 9నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు తప్పని సరిగా టీకాలు వేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు సాయిబాబాగౌడ్, ఉపాధ్యాయులు బోజా రాం తదితరులు ఉన్నారు.



రాజానగర్‌లో విద్యార్థులకు మీజిల్, రూబెల్లా టీకాలు వేస్తున్న మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్

'నేడు ఎన్ఐవోఎస్ అక్షరాస్యత పరీక్ష'

నందిపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఎన్ఐఒఎస్ అక్షరాస్యతా పరీక్ష నిర్వహిస్తున్నట్లు సాక్షర భారతి మండల కోఆర్డినేటర్ చుక్క రాజేశ్వర్ తెలిపారు. మండలంలోని అయిలాపూర్, ఆంధ్రనగర్, చౌడమ్మ కొండూర్, వన్నెల్(కె), తల్వేద, కంఠంలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని, సుమారు 200 మంది పరీక్షలు రాయడానికి ఏర్పాటు చేస్తున్నట్లు మండల కో ఆర్డినేటర్ చుక్క రాజేశ్వర్ వివరించారు.

డివిజన్‌లో జోరుగా కురిసిన వాన

ఆర్మూర్ : ఆర్మూర్ డివిజన్‌లో శనివారం జోరుగా వర్షం కురిసింది. ఉదయం జల్లులతో ప్రారంభమై మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఊరట నిచ్చింది. నీరందక ఎండుతున్న మొక్కజొన్న, సోయా, వరి పంటలకు నీరందించినట్లయింది. ఈ సీజన్‌లో ఇదే భారీవర్షం. ఇంత వరకు భారీ వర్షాలు కురువలేదు. వర్షం వల్ల శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వెయ్యి క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. మరోవైపు ముసురుతో జనజీవనం స్తంభించిపోయింది. రోడ్లన్ని జలమయమయ్యాయి.

నందిపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఒక మోస్తారు వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరపి లేకుండా ముసురు వర్షం కురిసింది. ఎవరిని ఎటువంటి పనులు చేసుకోకుండా చేసింది. ప్రతీ ఒక్కరు ఇంటికే పరిమితమైనారు. అత్యవసరం పనులు ఉన్న వారు గొడుగులకు పని చెప్పారు. ఈ వర్షాకాలంలో సుమారు నెల రోజుల వ్యవధిలో ఇదే మోస్తారు వర్షం. వర్షం కురియడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

● గొడుగులకు పని చెప్పిన ప్రయాణికులు ● హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు


నందిపేటలో రోడ్లపై నిలిచిన వర్షం నీరు


వర్షంలో గొడుగుతో మహిళ

ఇదే వర్షం 20 రోజుల ముందు కురిస్తే మొక్కజొన్న, సోయా, వరి పంటలు ఎక్కువ మొత్తంలో బతికేవని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వర్షం కారణంగా నందిపేట మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుతో సహపలు కాలనీల్లో రోడ్లు కుంటలుగా మారాయి. ప్రయాణికులు చాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రైతులు మాత్రం మరింత వర్షం కురియాలని వేడుకున్నారు.

తపాలా ఉద్యోగులకు సంఘీభావం

నందిపేట: నందిపేట మండల కేంద్రంలోని పోస్టాఫీస్ కార్యాలయం ఎదుటగా లిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాన్పూర్ భూమేష్, గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు ఉల్లి రాజుగౌడ్ సంఘీభావం ప్రకటించారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహ జీడీయస్ కమిటీ రిపోర్టు వెంటనే అమలు చేయాలని, జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో అలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ టి గంగాధర్ గౌడ్, సభ్యులు ఎం గంగారాం, టి సాగర్, గంగాకిషన్, మోహన్, మౌజం అలీ, మండలంలోని బీపీఎంలె, జీడీఎస్‌ఎంలు, ఎండీలు ఉన్నారు.

'రేషన్ డీలర్‌లు సమయపాలన పాటించాలి'

ఆర్మూర్ అర్బన్ : రేషన్ డీలర్‌లు సమయపాలన పాటించాలని తహసీల్దార్ రాజేందర్‌కుమార్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మండలంలోని రేషన్ డీలర్‌ల సమావేశాన్ని నిరహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. అనంతరం అనుమానస్పదంగా మృతిచెందిన రేషన్ డీలర్ దువ్వూరి శ్రీనివాస్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆర్ఐ గోపాల్, మండల రేషన్ డీలర్‌లు పాల్గొన్నారు.


రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజేందర్

'కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి'

ఆర్మూర్ అర్బన్: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ప్రజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ ప్రజ్ఞ గంగామోహన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్‌లో శనివారం విజయ్ జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకోని ప్రణాళికబద్దంగా చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వంశీ, కరస్పాండెంట్ సవిత, ప్రిన్సిపాల్ కవిత , రాము, మల్లేష్, భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

'పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి'



మాట్లాడుతున్న ఎస్‌హెచ్‌వో సీతారాం

ఆర్మూర్ అర్బన్ : వినాయక చవితి పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సీతారాం అన్నారు. ఆర్మూర్ మండలం పెర్కిట్‌లో ని ఎంఆర్ గార్డెన్ లో శనివారం శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాళ్ల వారు తమ అనుమతులు తీసుకోవాలని అన్నారు. వినాయక మండపాల వద్ద పేకాట ఆడవద్దని , భజనలు మాత్రమే చేసుకోవాలన్నారు. డీజే సౌండ్‌కు అనుమతులు లేవని అన్నారు. వినాయక పండుగలు , బక్రీద్ పండుగలు ఒకే సారి వస్తున్నందున శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ కుమార్, ఎస్ఐ సంతోష్‌కుమార్, మున్సిపల్ డీఈ పేర్రాజు సర్వసమాజ్ అధ్యక్షుడు బండారు మధు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కలిగోట గంగాదర్, ఎంపీటీసీ జహీర్‌అలీ , మండల కో-ఆప్షన్ సభ్యుడు సాజిద్ అలీ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు గోరేమియా, ఎలక్ట్రికల్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కోర్టును రెగ్యూలరైజ్ చేయాలని హైకోర్టు న్యాయమూర్తికి వినతి


న్యాయమూర్తి శంకర్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ సబ్ కోర్టును రెగ్యూలరైజ్ చేయాలని కోరుతూ ఆర్మూర్ బార్ అసోసియేషన్ సభ్యులు హైకోర్టు న్యాయమూర్తి ఎం. శంకర్ కు వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం హైకోర్టు న్యాయమూర్తిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కె సురేష్ తెలిపారు. న్యాయమూర్తిని మర్యాద పుర్వకంగా కలిసి పూలమాల , శాలువతో సత్కరించారు. సబ్‌కోర్టు రెగ్యూలరైజ్ విషయమై న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారని ఆయన తిలిపారు. నాయమూర్తిని కలిసిన వారిలో బార్‌అసోసియేషన్ కోశాధికారి కొండిపవన్, సంయుక్త కార్యదర్శి అయినారి అశోక్, జక్కుల శ్రీదర్, టికె. కోనేరు , గోపి , సాయన్న ఉన్నారు.

మహిళా మండలి భవనాలకు ఎంపీ హామీ


ఎంపీ కవితకు విన్నవిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఆర్పీలు

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలోని అన్ని మహిళా మండలి భవనాలకు నిధులు మంజూరు చేయిస్తానని పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత హామి ఇచ్చారు. శనివారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళామండళ్ల అధ్యక్షుడు, ఆర్పీలు ఎంపీ కవితను కలిసి మహిళా మండలి భవనాలు నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి స్త్రీశక్తి భవనానికి రూ. ఐదులక్షలు, రాంనగర్‌లో మహిళామండలి భవనానికి రూ.మూడు లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వాతిసింగ్ బబ్లు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం 15 సంవత్సరాల లోపు పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకా వేశారు. కోమన్‌పల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ నారాయణ ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్ సిబ్బంది టీకాలు వేశారు. పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని సర్పంచ్ లక్కోర విజయలక్ష్మీ ప్రారంభించారు. దేగాం పీహెచ్‌సీ పరిధిలో మూడో రోజు 1379 మంది విద్యార్థులకు టీకాలు వేయాల్సి ఉండగా 1288 మంది పిల్లలకు టీకాలు వేసినట్టు హెచ్‌ఎంవో నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది విజయ, ఎస్తేర్, ఉమారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత

నందిపేట: పేద విద్యార్థులకు శ్రీ రామ స్వచ్ఛంద సేవా సంస్థ చేయూతనందించింది. నోట్‌బుక్కులతో పాటు పెన్నులు, పెన్సిల్‌లను ఉచితంగా పంపిణీ చేసింది. అంతే కాకుండా రెండు ఫ్యాన్లను బహూకరించింది. నందిపేట మండలంలోని తల్వేద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. 220 మంది విద్యార్థులకు గాను 440 నోట్ బుక్కులు, 200 ప్యాకెట్ల బిస్కెట్లు, 220 పెన్నులు, 2 సీలింగ్ ఫ్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గోల్డ్ శ్రీను, యాదగిరి, టి శ్రీను, రామ్మోహన్, శేఖర్, సురేష్, హెచ్‌ఎం ఉపాధ్యాయులు ఉన్నారు.

'మండల స్థాయి క్రీడా పోటీలకు సన్నద్ధం కావాలి'

ఆర్మూర్ రూరల్ : వచ్చేనెలలో నిర్వహించనున్న మండల స్థాయి క్రీడలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని మండల విద్యాధికారి రాజగంగారాం అన్నారు. ఆర్మూర్‌లోని ఎమ్మార్సీలో శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్ మాట్లాడుతూ క్రీడాకారుల వయోపరిమితి, జూనియర్, సబ్ జూనియర్, క్రీడాంశాల నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు జలందర్ , కిషన్‌రెడ్డి, గోపాల్, పీడీలు అలివెలి మంగ, శారద, మల్లేష్‌గౌడ్, వ్యాయమ ఉపాధ్యాయులు మునిరాజ్, దేవసుకన్య, గంగాధర్, జక్కం రాజేశ్వర్, పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఫొటోగ్రఫీ సందర్భంగా మహారాష్ట్ర గవర్నర్‌కు సన్మానం

ఏర్గట్ల: అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తెలుగు ఫొటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావును సన్మానించారు. ఏర్గట్ల వాసి, తెలుగు ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ముంబై ప్రెసిడెంట్ పిట్ల రాములు ఆధ్వర్యంలో గవర్నర్‌కు సన్మానించారు.


మహారాష్ట్ర గవర్నర్‌కు సన్మానిస్తున్న తెలుగు ఫొటోగ్రఫీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిట్ల రాములు

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.



చిటపటలు



ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను


అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



జవాబులు

చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

దారి కనుక్కోండి




జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

బొమ్మ గీయండి



ఎడతెరిపిలేని వర్షం

● రైతుల్లో ఆశలు ● నిజామాబాద్ జిల్లాలో పెరగనున్న భూగర్భ జలాలు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్ జిల్లా అంతటా ఎడతెరపి వర్షం పడింది. నిజామాబాద్ నగరంతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో వర్షం పడటంతో రైతాంగంలో ఉత్సాహం నెలకొంది. జోరుగా రోజంతా వర్షం పడుతుండటంతో ఖరీఫ్‌లో వేసిన పంటలు బయట పడతాయని సంతోషం రైతుల్లో ఏర్పడింది. జిల్లాలో సాధారణ వర్షపాతానికి మించి ఒకేరోజు పడటంతో పంట పొలాలన్నింట్లో నీళ్లు నిలిచాయి. నగరంలోని మురికి కాలువలన్నీ పొంగిపొర్లాయి. జిల్లాలో గడిచిన రెండున్నర నెలల్లో ఇప్పటి వరకు భారీ వర్షం పడలేదు. వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో శనివారం ఉదయం నుంచే ఈ వర్షం మొదలైంది. రాత్రి వరకు కొనసాగూతూనే ఉంది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ వర్షం పడింది. జిల్లాలో సగటు వర్షపాతం 12 మిల్లీమీటర్లు నమోదైంది. కొన్ని మండలాల్లో భారీ వర్షాలు పడగా మరికొన్ని మండలాల్లో కొంతమేర వర్షం పడింది. ఎడతెరపి లేకుండా పడుతున్న వర్షాల వల్ల పంట పొలాల్లో నీళ్లు చేరాయి. రైతుల్లో ఆశలు చిగురించాయి. గత 15 రోజులుగా వర్షాలు లేక సోయా, వరి పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయి. వీటితో పాటు కొన్నిచోట్ల కంది, పెసర, ఇతర పంటలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. మొక్కజొన్న పంట చాలా గ్రామాల్లో నీళ్లు అందక ఎండిపోయే పరిస్థితికి వచ్చింది. ఒక తడితో బయటపడే అవకాశం ఉన్న మొక్కజొన్నకు ఈ వర్షం ఊపిరిపోసింది. రైతులకు ఖరీఫ్ పంట ఎలాంటి ఇబ్బందులు లేకుండా నష్టాల నుంచి బయటపడే పరిస్థితి ఏర్పడింది. జూన్ నుంచి ఇప్పటి వరకు రోజంతా వర్షం పడలేదు. శనివారం రోజు మాత్రమే జిల్లా అంతటా వర్షం నమోదైంది. ఈ రెండున్నర నెలల్లో కొన్ని మండలాల్లో వర్షం పడితే మరికొన్ని మండలాల్లో పడలేదు. ఇప్పటి వరకు జిల్లాలో సగటు వర్షపాతం నమోదు కాలేదు. చాలా మండలాల్లో సాధారణ వర్షపాతం కన్న తక్కువగా పడింది. జిల్లా సగటు వర్షపాతం కన్న తక్కువగా పడటంతో భూగర్భ జలాలు కూడా తగ్గిపోయాయి. ఒకేరోజు ఎడతెరపి లేకుండా ఒకేమాదిరిగా వర్షం పడటంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని భూగర్భ జల వనరుల శాఖ అధికారులు తెలిపారు. శనివారం కురిసిన వర్షం చాలా పంటలకు ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. జిల్లాలో భారీ వర్షం పడుతుండటంతో ఖరీఫ్ పంట బయట పడుతుందని వారు తెలిపారు. వరికి మాత్రం చెరువుల్లో కొంతమేర నీళ్లు వస్తే ఉపయోగం ఉంటుందన్నారు. జిల్లాలో పడుతున్న వర్షం ఏకదాటిగా నిజామాబాద్ నగరంలో పడటంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. మోరీలన్నీ పొంగిపొర్లాయి. భూగర్భ డ్రైనేజీ పనులు జరుగుతున్న ప్రాంతంలో నీళ్లు నిలవడంతో వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ పూడ్చి వేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం పడటం వల్ల నిజామాబాద్ నగరంలో చాలా కాలనీల్లోని మోరీలు సక్రమంగా పారకపోవడం వల్ల నీళ్లన్నీ రోడ్లపైకి వచ్చాయి. మొత్తంగా ఈ వర్షం రైతులతో పాటు భూగర్భ జలాల పెంపుకు ఉపయోగపడుతుందని వాతావరణ శాఖ జిల్లా అధికారులు తెలిపారు. మరో రెండు రోజుల పాటు ఇదేరీతిలో జల్లులు ఉంటాయని తెలిపారు.



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జలమయమైన హైదరాబాద్ రోడ్డు



..మార్కెట్ రోడ్డు

బీజేపీలోకి భారీగా చేరికలు

❖ కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

రాష్ట్రంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటన సందర్భంగా బీజేపీలో భారీ చేరికలుంటాయని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖల మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. సెప్టెంబరు 10, 11, 12వ తేదీల్లో జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా రాష్ట్రంలో పర్యటిస్తారన్నారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆ సమయంలో ఆయన సమక్షంలో పార్టీలో చేరే అవకాశం ఉందన్నారు. నిజామాబాద్‌లో శనివారం కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. పార్టీ కార్యాలయంలో సంస్థాగతంగా చర్చించారు. నిజామాబాద్ జిల్లా నుంచి కూడా సీనియర్ నేతలు పార్టీలో చేరుతారని ఆయన తెలిపారు. ఎవరెవరు ఏ పార్టీ నుంచి చేరుతారో తాను ఇప్పుడే చెప్పలేనన్నారు. అమిత్‌షా పర్యటన రోజు వారి పేర్లను రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటిస్తారని ఆయన తెలిపారు. నిజామాబాద్ రాజ్యసభ సభ్యులు డీఎస్ తనయుడు అరవింద్ చేరుతారని అడిగిన ప్రశ్నకు ఆయన దాటవేశారు. అన్ని విషయాలు జాతీయ అధ్యక్షుడు పర్యటన సమయంలోనే మీకు తెలుస్తాయన్నారు. బీజేపీ వైపు యువతరంతో పాటు ఆయా పార్టీల నేతలు చూస్తున్నారన్నారు. భారీ మార్పులను బీజేపీలో చూడబోతారని ఆయన తెలిపారు. పార్టీ ప్రతిష్ట నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసే ఎక్కువ మంది పార్టీలో చేరేందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. అన్ని పార్టీల నుంచి ఈ చేరికలకు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. దేశంలోని నిరుద్యోగుల కోసమే కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. దేశం మొత్తం మీద ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 856 జాబ్‌మేళాలను నిర్వహించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఇది ఆరో జాబ్‌మేళా అని ఆయన అన్నారు. నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు వీటిని నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఉన్న 858 ఎంప్లాయిామెంట్ ఎక్స్ఛేంజ్‌లను ఎన్‌సీఎస్ పోర్టల్‌తో అనుసంధానం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పోర్టల్ ఆధారంగానే నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్‌ను అందిస్తామన్నారు. వచ్చే రెండేళ్లలో రెండుకోట్ల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ప్రైవేటు కంపెనీలో కూడా ఈ ఎన్‌సీఎస్ పోర్టల్ ద్వారానే నిరుద్యోగులకు జాబ్‌లు వచ్చేవిధంగా ఒప్పందం చేసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా ఈ పోర్టల్ ఆధారంగానే ఉద్యోగాలు వచ్చే విధంగా చూస్తామన్నారు. పదో తరగతి నుంచి ఉన్నత విద్య వరకు చదువుకున్న వారందరూ ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వారందరికీ నచ్చిన రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇస్తామన్నారు. నిరుద్యోగుల కోసం స్వయం ఉపాధి కింద వివిధ రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ముద్రా బ్యాంక్ ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. దేశంలోని అసంఘటిత కార్మికులందరికీ సమాన వేతనం అందే విధంగా చూస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సమానవేతనంపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టామన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలు అమలు చేస్తున్న సింగరేణి మాత్రం కొంత ఆలస్యంగా అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా సింగరేణిలో కూడా అమలు చేశారని ఆయన తెలిపారు. దేశంలోని పీఎఫ్ ఉన్న కార్మికులందరికీ పింఛన్ వచ్చే విధంగా చూస్తున్నామన్నారు. వారందరికీ ఈఎస్ఐ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఈఎస్ఐ ఆసుపత్రిని కూడా బలోపేతం చేస్తామన్నారు. కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో పాటు కార్మికుల సంక్షేమం కోసం మెరుగైన పథకాలను తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్, పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పల్లెగంగారెడ్డి, లోకభూపతిరెడ్డి, నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి ఆనంద్‌రెడ్డి, అర్బన్ ఇన్‌చార్జి ధన్‌పాల్ సూర్యనారాయణ, అల్జపూర్ శ్రీనివాస్, ఆలూరి గంగారెడ్డి, టక్కరి హన్మంత్‌రెడ్డి, అమృతలతతో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి దత్తాత్రేయ

కేంద్ర పథకాల పనులను వేగవంతం చేయాలి

❖ ఉభయ జిల్లాల అధికారుల సమీక్షలో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

నిజామాబాద్ అర్బన్: ఉభయ జిల్లాలలో రోడ్లు, కమ్యూనికేషన్ రంగాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అధికారులను ఆదేశించారు. శనివారం నిజామాబాద్ కలెక్టరేట్‌లోని ప్రగతిభవన్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలతో ఇబ్బంది ఉన్నందున ఆర్‌బీఐ అధికారులతో మాట్లాడి నగదు వచ్చేలా చూస్తానన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తొందరగా టెండర్లు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి కేంద్రం వాటా రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలని దీనిపై అవగాహన పెంచాలన్నారు. గత ఏడాది సోయాపంట నష్టానికి ఇన్సూరెన్స్ కంపెనీలు నష్టపరిహారం చెల్లించలేదని అధికారులు చెప్పగా సంబంధిత మంత్రితో మాట్లాడుతానని ఆయన అన్నారు. ఉభయ జిల్లాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామన్నారు. ఉభయ జిల్లాలో మొక్కజొన్న విస్తారంగా పండిస్తున్నందున అందుకు సంబంధిత పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు పంపాలన్నారు. నిజామాబాద్‌లో పసుపుపంటకు అధిక మద్దతుధర కల్పించేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలన్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీపై రాష్ట్ర ప్రభుత్వ ఇష్టాప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ప్రధానమంత్రి రాజ్‌గారియోజన పథకం ప్రకారం కొత్త ఉద్యోగాల కల్పన, పీఎఫ్ బీడీ కార్మికులకు పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇళ్ల నిర్మాణానికి భూసేకరణ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఫారెన్ లాంగ్వేజ్ వారు ముందుకు వస్తున్నందున ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఇంగ్లీష్ బాషా నేర్పేందుకు వారి సహాయం తీసుకోవాలన్నారు. బీడీ కార్మికుల ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, 413 కిలో మీటర్ల అభివృద్ధికి ప్రతిపాదనలు వచ్చినందుకు నిధులు మంజూరికి కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఉపాధి హామీ ద్వారా 95వేల మరుగుదొడ్ల నిర్మాణానికి గాను 92 శాతం పనులు పూర్తయ్యాయని అక్టోబరు 2లోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. కామారెడ్డి జిల్లాలో దివ్యాంగులకు, బాలికలకు సహాయం చేసే వారికి 5 శాతం జీఎస్‌టీ విధించడం వల్ల ఎవరూ ముందుకు రావడం లేదని కలెక్టర్ సత్యనారాయణ మంత్రి దృష్టికి తెచ్చారు. జిల్లాలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరుగుతుందన్నారు. ఈ సమీక్షలో బీడీ కార్మికుల సంక్షేమ సంస్థ వైస్‌చైర్మన్ భూపతిరెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

'కస్తూర్బా విద్యాలయాలను సద్వినియోగం చేసుకోవాలి'

నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ జిల్లాలోని కస్తూర్బా పాఠశాలలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని 25 కస్తూర్బా పాఠశాలలో ఖాళీలు ఉన్నాయన్నారు. ఆర్మూర్‌లో 10, బాల్కొండలో 2, భీమ్‌గల్‌లో 50, బోధన్‌లో 19, ధర్పల్లిలో 27, డిచ్‌పల్లిలో 2, జక్రాన్‌పల్లిలో 16, కమ్మర్‌పల్లిలో 49, కోటగిరిలో 66, మాక్లూర్‌లో 6, మోర్తాడ్‌లో 25, నందిపేట్‌లో 22, నవీపేట్‌లో 3, నిజామాబాద్‌లో 13, రెంజల్‌లో 28, సిరికొండలో 24, వేల్పూర్‌లో 49, వర్నిలో 13, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు ఎడపల్లిలో 27, మోపాల్‌లో 46, ముప్కాల్‌లో 47, ఇందల్వాయిలో 66, మెండోరాలో 63, రుద్రూర్‌లో 53, ఏర్గట్లలో 67 సీట్లు ఖాళీగా ఉన్నాయని డీఈవో తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పురపాలన గాడిలో పడేనా?

❖ కామారెడ్డి జిల్లా కేంద్రంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీలు, ప్రధాన రహదారులు ❖ తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య ❖ పట్టించుకోని పాలకులు


కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన వాహనాలు ఇలా..

ఆంధ్రజ్యోతి- కామారెడ్డి: చిన్న జిల్లాలతోనే అభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిని జిల్లాగా ఏర్పాటు చేసింది. కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పడి 10 నెలలు కావస్తున్నా పురపాలన మాత్రం గాడిలో పడటం లేదు. పుర ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కూడా కల్పించలేకపోతున్నారు. ఇటు అధికారులు అటూ పాలకవర్గాలు దృష్టి సారించకపోవడంతో జిల్లా కేంద్రం అభివృద్ధి బాట నడవడం లేదు. కొత్త జిల్లా పాలన మొత్తం కామారెడ్డి పట్టణ కేంద్రం నుంచే కొనసాగుతున్నా అభివృద్ధికి నోచుకోవడం లేదు. దీంతో పట్టణ ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. కామారెడ్డి జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్‌లతో పాటు ఒక మున్సిపాలిటీ ఉంది. గత బల్దియా పాలనలో కామారెడ్డి పట్టణం పూర్తిగా మరుగున పడింది. పలు వివాదాలు, ఆరోపణలు, కౌన్సిలర్‌ల గ్రూపుల కుమ్ములాటలు, అక్రమ కట్టడాలు, టెండర్‌లు, కాంట్రాక్ట్‌ల పనులు, నిధుల దుర్వినియోగం లాంటి ఏదో ఒక విషయంలో రచ్చకెక్కుతున్న సంఘటలను చాలా ఉన్నాయి. జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణం విస్తరిస్తోంది.. శివారు ప్రాంతాలలో కొత్త కొత్త కాలనీలో ఏర్పడుతుండడంతో పాటు అపార్ట్‌మెంట్‌ల వ్యవస్థ సైతం విస్తృతంగా పెరుగుతోంది. ప్రస్తుతం పట్టణ 14.11 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. అధికారికంగా 80,335 జనాభా ఉండగా అనాధికారంగా లక్షకుపైగా ఉంటారు. 33వార్డులు ఉండగా 200లకు పైగా కాలనీలు ఉన్నాయి. 40 కిలో మీటర్ల మేరకు బీటీ రోడ్లు, 40కిలో మీటర్ల వరకు సీసీ రోడ్డు, 60 కిలో మీటర్ల వరకు మెటల్ రోడ్లు, 80 కిలోమీటర్ల వరకు కచ్చా రోడ్లు ఉన్నాయి. 25 కిలో మీటర్ల వరకు వరుద కాలువలు, 85.2 కిలో మీటర్ల వరకు పక్కాకాలువలు, 10 కిలో మీటర్ల వరకు కచ్చా మురుగు కాలువలు ఉన్నాయి.

పట్టణం విస్తరిస్తున్నా అభివృద్ధి శూన్యం

కామారెడ్డి పట్టణం రోజురోజుకు విస్తరిస్తున్నప్పటికీ అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు. చుట్టు పక్కల గ్రామాలు మండలాల నుంచి వ్యాపార నిమిత్తం విద్యా, ఉపాధి అవకాశాలకై చాలా మంది పట్టణానికి వచ్చి స్థిరపడుతున్నారు. అంతేకాకుండా పట్టణం జాతీయ రహదారికి అనుకుని ఉండటం పరిశ్రమలకు పరంగా వ్యాపారంలో అభివృద్ధి చెందటం, ఎడ్యుకేషన్ హబ్, రాష్ట్ర రాజధానికి హైదరాబాద్‌కు దగ్గరలో ఉండటంతో రానున్న రోజుల్లో జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావించారు. కానీ జిల్లా కేంద్రంగా ఏర్పడి 10 నెలలవుతున్నా కనీసం పట్టణంలోని ప్రధాన రహదారిని కూడా బాగు చేయలేని పరిస్థితి ఏర్పడింది.

అస్తవ్యస్తంగా డ్రైనేజీలు, రోడ్లు

కామారెడ్డి జిల్లా పాలన కొనసాగే పట్టణంలోని డ్రైనేజీలు, రహదారుల వ్యవస్థ అధ్వానంగా ఉంటుంది. జిల్లా ఉన్నతస్థాయి అధికారులంతా పట్టణంలో ఉంటున్నప్పటికీ కనీసం ప్రధాన రహదారులకు బాగుచేయలేకపోతున్నారు. కొత్త బస్టండ్ హౌసింగ్ బోర్డు వరకు, విద్యానగర్ కాలనీ, సుభాష్‌రోడ్, సిరిసిల్లారోడ్, జన్మభూమిరోడ్డు, నిజాంసాగర్‌రోడ్, పెద్దబజార్ తదితర ప్రధాన రహదారులు పూర్తిగా పగిలిపోయి బారీ గుంతలుగా ఏర్పడ్డాయి.

కరువైన మార్కెట్‌లు

కామారెడ్డి పట్టణంలోని డైలీ కూరగాయాల మార్కెట్ ఉన్నప్పటికీ పట్టణ ప్రజలకు సరిపోవడం లేదు. కూరగాయాల మార్కెట్‌ను అభివృద్ధి చేయకపోవడంతో రోడ్లపైనే కూరగాయాల క్రయ విక్రయాలు కొనసాగుతున్నాయి. దీంతో రైతులతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య

జిల్లా స్థాయి అధికారలు పట్టణంలో ఉంటూ పాలనను కొనసాగిస్తున్నారు. పట్టణానికి ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు రాకపోకలు పెరిగాయి. అదే స్థాయిలోనూ వాహనాల తాకిడీ పెరిగింది. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా నెలకొంటుంది. ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు పోలీసు శాఖ మున్సిపల్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ ఫలితం లేకుండాపోతుంది.

అభివృద్ధిపై దృష్టి సారించని పాలకులు

కామారెడ్డి జిల్లా కేంద్రం అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించడం లేదు. జిల్లా కలెక్టర్, ఎస్పీ లాంటి ఉన్నతస్థాయి అధికారులు స్థానికంగా ఉంటు పాలన సాగిస్తున్నప్పటికీ పట్టణం అభివృద్ధి బాటలో నడవడం లేదు. కామారెడ్డి పట్టణంలో వ్యాపారసముదాయలు, విద్యా సంస్థలతో పాటు పరిశ్రమలు, చిన్న చిన్న దుకాణాలు, షోరూంలు, అనేకంగా ఉన్నాయి. వీటి వద్ద నుంచి యేటా పన్నులు రూపంలో రావాల్సిన ఆదాయం బల్దియా అధికారులు రాబట్టడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. టౌన్‌ప్లానింగ్ విభాగం పూర్తిగా చతికిలపడింది. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తమ సమస్యలను పరిష్కరించి బల్దియా పాలనను గాడిలో పెట్టాలని, జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని పుర ప్రజలు కోరుతున్నారు.


శిక్షణతోనే వృత్తిలో నైపుణ్యం

● కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి: శిక్షణతోనే మనుసుకు ఒత్తిడి తగ్గి వృత్తిలో నైపుణ్యం పెరుగుతుందని కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక ఆర్కే డిగ్రీ కళాశాలలో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు జరిగిన ఈ- లెర్నింగ్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఆరు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. వీటిలో తెలంగాణ రాష్ట్రం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 9వేల మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అందరిని నైపుణ్యం గల అధికారులుగా తీర్చిదిద్దడమే దీని లక్ష్యమని అన్నారు. ప్రతీ ఉద్యోగి తన వృత్తిలో నిరంతరం నేర్చుకుంటునే ఉండాలన్నారు. తాను ఆలోచించేంది చెప్పాలని, చెప్పింది చేయాల న్నారు. ముఖ్యంగా టైమ్ మేనేజ్‌మెంట్ పాటించాలని శిక్షణ లేని నైపుణ్యం ఎక్కువ కాలం మనలేదని అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాల్లో నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని అన్నారు. ఈ శిక్షణలో 15 మాడ్యుల్స్ ఉన్నాయని, వీటిని ఆచరణలో పెడితే మనలో వ్యక్తిత్వ వికాసం పెరిగి పనిలో సౌలభ్యం ఏర్పడుతుందన్నారు. వ్యక్తిగత విలువల నుంచి సంస్థాగత విలువలుగా పరిణమించవచ్చని అన్నారు. శిక్షణ కలిగిన నైపుణ్యం వలన వ్యక్తి గత జీవితానికి సంబంధించి గానీ, వృత్తి పరంగా గానీ విజయవంతమవుతాయని తెలిపారు. ప్రతీ సమస్యలు పెద్దదిగా భావించకుండా దాని తీవ్రత తగ్గించేందుకు ఆలోచన సరళిని పెంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఇలాంటి శిక్షణ కార్యక్రమాల్లో ఉద్యోగులు పాల్గొని తమ దైనందిక జీవితంలో విజయవం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో 386 మంది ఉద్యోగులు పాల్గొంటున్నారని తెలిపారు. 15 మాడ్యూల్స్‌లో శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖలు ఈ మాడ్యూల్స్ పాటించినట్లయితే పని సౌలభ్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు ఉద్యోగులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి, డీటీడబ్ల్యూవో గంగాధర్, డీఎస్‌వో గంగాధర్, ఎంఆర్‌వో రవీందర్, సీపీవో శ్రీనివాస్, ఉపగణాంక అధికారి శివకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్ / ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00**

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

నేడే చూడండి



పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 11.45AM, 11.00PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 11.00,4.55,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 11.00 PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 11.00,2.40,7.55
PVR ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.55,2.40,5.25,10.50
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 10.40,7.35
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 10.55,7.15
Big Cinemas బిగ్ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,4.40
Big Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 11.20,4.55,10.30
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 2.20, 7.15
Cinépolis మంత్రామాల్ ఎ/సి- అత్తాపూర్ 10.40,3.50,10.20
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00, 4.40
మీరజ్ శాలిని శివాని ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.15
ASIAN ఎంక్యూబ్ ఎ/సి- అత్తాపూర్ 11.00,4.50

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | శెట్టి మల్టీప్లెక్స్ ఎ/సి - గుల్బర్గా
ముక్తా ఎ2 ఎ/సి - గుల్బర్గా | మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గా

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి
Cinepride లక్ష్మీకళ - మూసాపేట్	PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	INOX ఎ/సి - కాచిగూడ	Cinetown సినీటౌన్ - మియాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా	Big Cinemas ఎ/సి - అమీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	Big Cinemas ఎ/సి - శామీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
ASIAN షా షహెన్‌షా - చింతల్	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	SVC ప్రతీమ - కరీంనగర్
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ఎస్2 - వరంగల్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	GLOBAL CINEMAS

మరియు మీ అభిమాన థియేటర్లలో

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | Big Cinemas ఎ/సి - అమీర్‌పేట్ | Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి | Cine Planet ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట	విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్	రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్	ASIAN శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్	GEETHA ASIAN గీతా ఎ/సి - నిజామాబాద్

త్వరలో: వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



5వ వారం

సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15	T ఇసిఐఎల్ - 2.15,9.15
PVR - మాదాపూర్ 1.00,7.25	INOX - బంజారాహిల్స్ 2.25,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ASIAN - అత్తాపూర్ 1.30PM
Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinépolis - అత్తాపూర్ 7.35PM	Cinetown - మియాపూర్ 2.30PM
TIVOLI 11.00,10.00PM	ASIAN - హన్మకొండ - 4.50PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
ASIAN - ఉప్పల్ 1.45,7.45	

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	ఆదిలాబాద్
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	మహేశ్వరి - ఆదిలాబాద్
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	శ్రీనివాస - మంచిర్యాల
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	నారాయణ ఎ/సి - నిర్మల్
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	**మెదక్**
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	సీతారామ ఎ/సి- సిద్దిపేట
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	మోహన్ -జహీరాబాద్
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	**రంగారెడ్డి**
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	లక్ష్మి ఎ/సి - తాండూర్
		తిరుమల - సూర్యాపేట్	భవాని ఎ/సి - పరిగి
		వసుంధర - భువనగిరి	
		రంగ ఎ/సి - కోదాడ	



నేడే చూడండి

శ్రీమయూరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 6.15,9.15

'ఆంధ్రజ్యోతి' పరిశీలన


కొండాపూర్ జీపీలో తుప్పు పడుతున్న సోలార్ పంపుసెట్ల కోసం తయారు చేసిన స్టాండ్లు

తండాల్లో ప్రారంభంకాని సోలార్ పంపుసెట్ల పనులు

- నిధులు మంజూరైనా పనులు మొదలుకాని వైనం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు, అధికారులు

సిరికొండ : భానుడి ఉగ్రరూపాన్ని సౌరశక్తిగా మలుచుకుని సోలార్ పంపుసెట్ల ద్వారా తండాల్లోని ప్రజలకు తాగు నీటిని అందించే పనులను ఏడాదిన్నర కాలం కిందట ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేయకుండా కాలయాపన చేస్తున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహారిస్తున్నారు. భానుడి ప్రతాపానికి నీరింకిపోయి ప్రజల దాహార్తి తీరక గొంతులు ఎండి పోతున్నాయి. భానుడి ఉగ్ర రూపాన్ని సౌరశక్తిగా మలుచుకున్న జాతీయ గ్రామీణ తాగునీటి పథకం సోలార్ పంపు సెట్ల ద్వారా తండాల్లోని ప్రజలకు తాగునీటిని అందించే పనుకు శ్రీకారం చుట్టింది. మారుమూల గ్రామాల్లో మంచినీటి పథకాలున్నప్పటికీ విద్యుత్ సమస్యలతో ప్రజల దాహం తీరక పథకాలు నిరూపయోగంగా మారుతున్నాయి. దీని వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ముఖ్యంగా తండాల్లోని గిరిజనులు తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రజలకు విద్యుత్ సమస్య వల్ల తాగునీటి సమస్య రాకుండా ఉండడం కోసం జాతీయ గ్రామీణ తాగునీటి శాఖ వారు సోలార్ పంపు సెట్లను వాడుకలోకి తీసుక రావడానికి ఒక్కొక్క యూనిట్ నిర్మాణానికి రూ4.50 లక్షల చొప్పున ఏడాదిన్నర కిందట కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నిజామాబాద్ సబ్‌డివిజన్ పరిదిలోని సిరికొండ,దర్పల్లి మండలాల్లోని తొమ్మిది తండాలోని ప్రజలకు సోలార్ పంపు సెట్ల ద్వారా తాగు నీటిని అందించడానికి ఈ నిధులను మంజూరు చేసింది. తాగునీటి సరాఫరాల ఇంజనీరింగ్ అధికారులు నీళ్లు అదికంగా ఉన్న బోరుబావులను ఎంపిక చేశారు. బోరుబావి వద్ద ఇనుప స్టాండ్‌లను ఏర్పాటు చేసి ఐదు వందల లీటర్ల సింటెక్స్ ట్యాంకుని ఏర్పాటు చేస్తారు. బోరుబావి వద్ద సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసి. బోరుబావిలో సోలార్ పంపు సెట్లను దించి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. ఈ పనులు చేయడంతో పాటు 150 మీటర్ల పైపులైను నిర్మాణం చేసి మూడు చోట్ల పబ్లిక్ కుళాయిలు (నల్లాలు) బిగించాలి. సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వర్జన్‌తండా, కొండపూర్ గ్రామ పరిధిలోని సర్పంచ్‌తండా, రావుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని జంగ్లోటి తండా,న్యావనంది తండా పరిధిలోని జగదాంబ తండా, రేకులపల్లి తండాలో సౌరశక్తిద్వారా తాగునీటి ని అందిచడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నిధులు మంజూరు అయ్యి ఏడాదిన్న కాలం గడిచి పోయింది. సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం పనులు ప్రారంభించ లేదు, కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యలయంలో స్టాండ్‌కు ఉపయోగించే పరికరాలను మాత్రం దించేసి వెళ్లారు. అవి తుప్పు పట్టుతున్నాయి. నిధులు మూలుగుతున్న గ్రామీణ తాగునీటి సరాఫరాల ఇంజనీరింగ్ అధికారులు మాత్రం పనులు చేయించడంలో జాప్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రజల దాహార్తిని తీర్చే పథకాల పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పట్ల ఉన్నాతాధికారులు కఠినంగా వ్యవహరిచాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు. పనులను త్వరగా పూర్తి చేయించి తాగునీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.సోలార్ పంపుసెట్లను తాగునీటికి ఉపయోగిస్తున్న విధానాన్ని గమనించి గిరిజనులు వ్యవసాయ పంపుసెట్లుగా ఉపయోగించడానికి ఆస్కారం ఏర్పడుతుంది. తాగు నీటి పథకాలకు బాగ పనిచేస్తే రానున్న రోజుల్లో వ్యవసాయంతో పాటు తండాల్లో రాత్రివేళలో వెలుగులు విరజిమ్మడానికి ఈ సోలార్ పంపుసెట్లు మార్గదర్శకంగా నిలుస్తాయి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రద్దు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గిరిజనులు అభిప్రాయపడుతున్నారు.

కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చాం..

సౌరశక్తి ద్వారా తాగునీటిని అందించే పనులు చేయని కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశాం. పదిహేను రోజుల క్రితమే కాంట్రాక్టర్‌కు నోటీసులు పంపాం. కాంట్రాక్టర్ ఇచ్చే సమాధానాన్ని బట్టి చర్యలు తీసుకుంటాము. ఈ ట్యాంకుల పనులు పూర్తయితే గిరిజన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చే నిధులతో పనులు చేయిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది. నిధులు వెనక్కి పోకుండా సకాలంలో పనులు చేయించడానికి ప్రయత్నిస్తున్నాము.

-రాజ్‌కుమార్,
డీఈ ఆర్‌డబ్ల్యూఎస్

జలమయం






నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వర్షంలో వాహనదారుల పాట్లు











జలమయమైన నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణ

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు జలమయంగా మారాయి. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షం కురిసింది. ప్రధాన రోడ్లతో పాటు కాలనీల్లోని వీధులన్నీ పూర్తిగా వర్షం నీటితో నిండిపోయాయి. దీంతో జనజీవనం స్తంభించిందిపోయింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 12 మి.మీల వర్షాపాతం నమోదు కాగా కామారెడ్డి జిల్లాలో 12.8 మి.మీల వర్షాపాతం నమోదైంది.


నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జలమయమైన రోడ్లు


కామారెడ్డిలో వర్షంలో ప్రజల ఇబ్బందులు

కామారెడ్డి జిల్లా కేంద్రంలో వర్షం కురుస్తున్న దృశ్యాలు








పెసరను దూస్తున్న కూలీలు

అయ్యో అన్నదాత

వర్షంతో పెసర పంటకు నష్టం


ఆందోళనలో అన్నదాతలు

మద్నూర్ : ఆరుగాలం శ్రమించి పండించిన పెసర పంట చేతికొచ్చే సమయంలో వర్షం కారణంగా పంట దెబ్బతిని నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చేతికొచ్చిన పెసర పంట తడిసి ముద్దైంది. మండలంలో 5993ఎకరాలలో ఈ యేడాది రైతులు పెసర పంట సాగు చేశారు. ఈపాటికే పెసర పంట ఇంటికి రావాల్సి ఉండగా పెసరపంట మొదట్లో వర్షాలు లేక పంట చేతికి రాలేకపోయింది. పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురవడంతో చేలల్లో ఉన్న పెసర పంట ఇంటికి తరలించడానికి రైతులు నానా తిప్పలు పడుతున్నారు. వర్షంకారణంగా దిగుబడి రావాల్సిన పెసర పంట ఎకరానికి రెండు నుంచి రెండున్నర క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, ఒకవేళ ఈ అకాల వర్షం రానట్లయితే 5 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేదని రైతులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షం ఇంతటితో ఆగిపోయినట్లయితే రైతు ఇంటికి పెసర పంట వస్తుంది. లేదంటే చేలల్లోనే పంట నష్టపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శిథిలమైన వాటర్ ట్యాంకులను తొలగించండి సారూ..

మద్నూర్ : కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో శిథిలావస్థలో ఉండి నిరూపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకులను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. మండలంలోని లింబూర్, పెద్ద శక్కర్గ గ్రామాల్లో ఐదేండ్లనుంచి నిరూపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకులను తొలగించి ప్రజలకు ప్రమాదం నుంచి కాపాడాలని కోరుతున్నారు. శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంకులు ప్రజలకు ఎటువంటి ఉపయోగంలో లేదని, నాలుగు, ఐదు సంవత్సరాలుగా ఈ ట్యాంకులో నీళ్లు నింపడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు కూలిపోతాయోనని ప్రజలు భయందోళన చెందుతున్నారు. జనవాసాల మధ్య ఉన్న ఈ ట్యాంకులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇవి కూలినట్లయితే చుట్టప్రక్కల వారి ఇండ్లతో పాటు ప్రాణనష్టం జరిగే అవకాశాలున్నాయి. ఆయా గ్రామల సర్పంచులు పలు మార్లు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ట్యాంకులు కూల్చి వేయాలని సమాచారం ఇచ్చినప్పటికీ నాలుగేండ్లుగా అలాగే ఉన్నాయని అధికారులు స్పందించడం లేదని ఆయా గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

జర దేఖో




లింబూర్, పెద్ద శక్కర్గలో నిరుపయోగంగా ఉన్న వాటర్‌టాంక్యులు

విజయవంతమైన 2వ వారం



ASIAN LAXMIKALA CINEPRIDE	- మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN MULTIPLEX	- కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN CINEMAS	అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA	కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE	- ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH	ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS	10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL	10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL	ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FROUM MALL	10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK	11.15,1.00,4.10,7.25,10.40
INOX M.P. Mall	10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET	10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET	ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY	11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI	10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR	10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD	ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet	కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS	11.30,2.30,8.00,11.00
T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX BVK L.B.NAGAR	11.00,4.30,7.30,10.00
ASIAN CINEMAS	- హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN	- నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
	- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC	ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15

INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30

Big Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

Big Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

Asian SPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Movieplex Kapra కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

SV Cinemas Warangal - వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సి ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00


వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
తారకరామా 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట్
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్
INDRA రామకృష్ణ - అబిడ్స్
వైజయంతి - నాచారం
సూపర్ ఎ/సి - బాలాపూర్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
శ్రీరామా - బహదుర్‌పుర
ALANKAR అలంకార్ - లంగర్‌హౌజ్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్

BR హైటెక్ - మాదాపూర్
సాయిరంగా - మియాపూర్
విమల్ ఎ/సి - బాలానగర్
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
SVC ఈశ్వర్ - అత్తాపూర్
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో
KFC ENTERTAINMENT



PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45
PVR మాదాపూర్ 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50
INOX బంజారాహిల్స్ 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
- అమీర్‌పేట్ 11.00,1.50,7.40
ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45
Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35
Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40
- దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40
MULTIPLEX - ఎల్.బి.నగర్ 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

దేవి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.15,9.15
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30,6.30,9.30
గంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షెహెన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30 AM
స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
సాయికృష్ణ - కరీంగనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
దుర్గా కళామందిర్ - జగిత్యాల
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం



శ్రీమయూరి

70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15

CINEPRIDE లక్ష్మీకళా - మూసాపేట్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
బృందావన్ - వనపర్తి
మహేశ్వరి - మహబూబ్‌నగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి
పవన్ ఎ/సి - నిజామాబాద్
సాయికృష్ణ - కోదాడ
అలంకార్ - సూర్యాపేట
శ్రీనివాస - ఆమన్‌గల్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
భువనేశ్వరి - ఐజా
కిన్నెరసాని - ఖమ్మం
శ్రీనివాస - తాండూర్
SSV గణేష్ - షాద్‌నగర్

Contact Nos. 9391013613 / 9849051354

హలో..హలో..

కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ

రెవెన్యూ రికార్డుల సవరణ పూర్తి



సూర్యప్రకాష్, తహసీల్దార్, మోర్తాడ్

ఆంధ్రజ్యోతి: మండలంలో రెవెన్యూ రికార్డుల సవరణ పూర్తయిందా?

తహసీల్దార్: మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుల భూముల సర్వే నెంబర్, విస్తీర్ణం, పేరుమార్పు తదితర వివరాల సేకరణ పూర్తయింది.

ఆంధ్రజ్యోతి: ఆన్‌లైన్‌లో భూముల వివరాలు నమోదు చేసుకుంటున్నారా?

తహసీల్దార్: ప్రజల భూముల సర్వే నెంబర్ తదితర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. ఇంకా కొందరు రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సివుంది.

ఆంధ్రజ్యోతి: బీటీ రోడ్లపై కేజ్‌వీల్ టాక్టర్లు నడిపితే జరిమానా విధిస్తున్నారా?

తహసీల్దార్: లక్షలాది రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్లపై కేజ్‌వీల్ నడిస్తే రోడ్లు చెడిపోతాయి. కేజ్‌వీల్ నడిపిస్తే పదివేల రూపాయల జరిమానా విధిస్తాం.

ఆంధ్రజ్యోతి: రేషన్‌డీలర్లు వినియోగదారుల వివరాలు సేకరించడం పూర్తయిందా?

తహసీల్దార్: వినియోగదారుల నుంచి కులం, మతం, సెల్ నెంబర్ వంటి వివరాలను రేషన్ డీలర్లు సేకరించారు.

ఆంధ్రజ్యోతి: ధర్మోరా వీఆర్‌ఏపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపారా?

తహసీల్దార్: గ్రామస్థుల ఫిర్యాదును అధికారులకు పంపించాం. త్వరలో గ్రామస్థుల సమక్షంలో వీఆర్‌ఏపై విచారణ జరుపుతాం.

- మోర్తాడ్

లెన్స్ స్టోరీ

రెండు నెలలుగా నిలిచిపోయిన రోడ్డు వైండింగ్ పనులు



రోడ్డు పనులు నిలిచిపోయిన దృశ్యం

మోర్తాడ్ జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులు రెండు నెలలుగా అర్ధాంతరంగా నిలిచిపోయాయి. జాతీయ రహదారి నుంచి చేపట్టిన డబుల్ రోడ్డు పనులు పోలీస్ స్టేషన్ వరకు పూర్తయ్యాయి. అక్కడినుంచి రోడ్డుకు ఇరువైపులా కంకర వేసి వదిలేశారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు కంకరపై జారిపడిన సంఘటనలున్నాయి. అంతేకాకుండా కంకరపై వాహనాలు నడుస్తుండడంతో టైర్లు పగిలిపోతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 65 కోట్ల రూపాయలను మంజూరు చేసింది.

- మోర్తాడ్

అసంపూర్తిగా ఉన్న గిడ్డంగిని పట్టించుకోరా?

● ధర్మోరాలో పూర్తికాని వ్యవసాయ గిడ్డంగి నిర్మాణ పనులు ● ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని వాపోతున్న రైతులు



ధర్మోరాలో అసంపూర్తిగా ఉన్న గిడ్డంగి



శంకుస్థాపన నాటి శిలాఫలకం

మోర్తాడ్: మండలంలోని శెట్‌పల్లి పీఏసీఎస్ పరిధిలోని ధర్మోరా గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన వ్యవసాయ గిడ్డంగిని నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. రైతుల సౌకర్యార్థం గ్రామానికి 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న గిడ్డంగి నిర్మాణానికి బీఆర్‌జీఎఫ్, కేంద్ర సహకార బ్యాంక్‌ల ద్వారా 17 లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరయ్యాయి. 2013 సెప్టెంబరు రెండో తేదీన అప్పటి ఉమ్మడి రాష్ట్ర మంత్రి సుదర్శన్ రెడ్డి, మాజీ విప్ ఈరవత్రి అనిల్ ఎంతో ఆడంబరంగా గిడ్డంగి నిర్మాణం కోసం శంకుస్థాపన గావించారు. మంజూరైన నిధుల మేరకు గిడ్డంగి నిర్మాణం జరిగింది. మిగిలిన పనులకు నిధులు మంజూరుకాకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. నాలుగేళ్లు గడిచినా గిడ్డంగి నిర్మాణం పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. గిడ్డంగి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. షట్టర్లు కూడా బిగించారు. గిడ్డంగి లోపల ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్ పనులు మాత్రమే మిగిలివున్నాయి. ఈ పనులను పూర్తిచేసేందుకు పది లక్షల రూపాయలు అవసరం కానుంది. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడిచినా ఈ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోలేదు. ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్న మిషన్ భగీరథ వైస్‌చైర్మన్, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి నిధులు మంజూరుకు కృషిచేయకపోవడం శోచనీయమని రైతులు వాపోతున్నారు. ఎన్నో అసంపూర్తి భవనాలకు నిధులు మంజూరుచేస్తున్నారని, రైతులకు అవసరమైన గిడ్డంగి పనులను పూర్తి చేసేందుకు ఎందుకు నిధులు కేటాయించడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక సొసైటీ నిధుల సమస్య ఎదుర్కొంటున్నందున గిడ్డంగి పనుల పూర్తికి నిధులు కేటాయించలేకపోతున్నామని సొసైటీ కార్యవర్గం పేర్కొంటుంది. నాలుగు గ్రామాల రైతులకు అవసరమయ్యే గిడ్డంగి నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు జిల్లా సహకార బ్యాంక్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఎంతైనావుంది.

దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: స్థానిక ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి విద్యార్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ బొమ్మెడ శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడో తరగతిలో ఓసీ జనరల్ 2, ఎస్టీ 2, బీసీ-ఎ జనరల్‌లో 1 మొత్తం ఐదు సీట్లకు, ఎనిమిదో తరగతిలో ఓసీ జనరల్‌లో ఒక సీటు, ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ మూడు, ఎంఈసీ 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తివున్న విద్యార్థులు ఈ నెల 21వ తేదీ సాయంత్రంలోగా పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాల్సివుందన్నారు. ప్రోగ్రెస్ కార్డు, ఆధార్, రేషన్, కులధ్రువీకరణ పత్రాలతో సంప్రదించాలని సూచించారు.

కస్తూర్బా స్కూల్‌లో మిగిలిన సీట్ల భర్తీకి..

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామ శివారు జాన్కంపేట్ గ్రామ కస్తూర్బా పాఠశాలలో వివిధ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు స్కూల్ ప్రత్యేకాధికారిణి సత్యశీల తెలిపారు. ఆరో తరగతిలో ఇరవై సీట్లు, ఏడో తరగతిలో పదిహేడు, ఎనిమిదో తరగతి ఒకటి, తొమ్మిదో తరగతిలో తొమ్మిది, పదో తరగతిలో ఏడు సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9550031314కు ఫోన్‌చేసి తెలుసుకోవాలని సూచించారు.

విద్యార్థినులకు నోటు పుస్తకాల పంపిణీ



కస్తూర్బా విద్యార్థినులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

కమ్మర్‌పల్లి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కమ్మర్‌పల్లి కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్, సభ్యులు పీ.లింగమూర్తి, శ్రీకాంత్, నర్సయ్య, అమేర్, అవినాష్, ప్రత్యాజీ, సంపత్, పాఠశాల ప్రత్యేకాధికారిణి గంగామణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈజీఎస్ జిల్లా ఉత్తమ మేట్ రజితకు అభినందన

వేల్పూర్: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జిల్లా ఉత్తమ మేట్‌గా కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్న లక్కోర గ్రామానికి చెందిన మేకల రజితకు శనివారం గ్రామ పంచాయితీలో సర్పంచ్ తిరుమల ఆధ్వర్యంలో అభినందనసభ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రాజ్‌వీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈజీఎస్ ద్వారా గ్రామంలోని జాబ్‌కార్డున్న కుటుంబసభ్యులందరికీ పని కల్పిస్తూ, వారి ఉపాధికి తోడ్పాటునందించారన్నారు. విధులను సక్రమంగా నిర్వహించినందుకు రజితకు జిల్లా ఉత్తమ మేట్‌గా అవార్డు లభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల శ్రీనివాస్, ఏపీవో ఇందిర, ఎంపీటీసీ నర్సుగంగారాం, ఉపసర్పంచ్ రవిగౌడ్, గ్రామ కార్యదర్శి విజయ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ బాబాగౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వేల్పూర్ హైస్కూల్‌లో ఎన్‌ఏఈఎస్‌టీ పరీక్షలు

వేల్పూర్: స్థానిక ఉన్నత పాఠశాలలో ఎఫ్‌పీఎస్‌టీ ఆధ్వర్యంలో శనివారం నేషనల్ అన్వేషిక ఎక్స్‌పిరిమెంటల్ స్కిల్ టెస్టును నిర్వహించారు. పరీక్షలను ఎంఈవో లింగమూర్తి, హెచ్‌ఎం రేణుక ప్రారంభించారు. ఈ పరీక్షలకు వివిధ పాఠశాలలకు చెందిన 40 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, లింబాద్రి, గోపాల్, వెంకటరమణరెడ్డి, దేవశ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

'నేటి ఎన్‌ఐవోఎస్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి'



ఎన్‌ఐవోఎస్ పరీక్షల మెటీరియల్‌ను అందజేస్తున్న ఎంపీడీవో రాజ్‌వీర్

వేల్పూర్: మండలంలోని గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్న ఎన్‌ఐవోఎస్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీడీవో రాజ్‌వీర్, సాక్షరభారత్ కోఆర్డినేటర్ మారుతి తెలిపారు. మండలంలోని వేల్పూర్, అంక్సాపూర్, లక్కోర, పడిగెల, పచ్చలనడ్కుడ గ్రామాల్లో అభ్యాసకులకు ఆదివారం ఎన్‌ఐవోఎస్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. గ్రామానికి 20 మంది అభ్యాసకులు వంతున ఈ పరీక్షలకు హాజరవుతారన్నారు. పరీక్షలకు సంబంధించి మెటీరియల్‌ను ఎంపీడీవో రాజ్‌వీర్, మండల సాక్షరభారత్ కోఆర్డినేటర్ అందజేశారు.

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల్లోని ఏడు గ్రామాల్లో ఎన్‌ఐవోఎస్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత బాల్కొండ మండలంలోని బాల్కొండ, కిసాన్‌నగర్, నల్లూర్, నాగంపేట్, కొత్తపల్లి, దూదిగాం, మెండోరా గ్రామ పంచాయతీల పరిధిలో 140 మంది పరీక్షలకు హాజరుకావడం లక్ష్యంగా నిర్దేశించారన్నారు. గ్రామ పంచాయతీకి ఇరవై మంది వంతున వయోజనులు పరీక్షలకు హాజరయ్యేలా చూడాలన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని గ్రామ కోఆర్డినేటర్లకు సూచించారు.

ప్రసన్నాంజనేయ దేవాలయంలో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

మోర్తాడ్: స్థానిక ప్రసన్నాంజనేయ ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గడ్డల సుదర్శన్‌రెడ్డి, ఆయన సోదరి జయ ప్రకాష్ రెడ్డి నిర్వహించారు. ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
బాల్కొండ
17 6
నిజామాబాద్ । ఆదివారం 20 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హలో..హలో.. వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈఏ	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏఈ	9701367502		

కురిసిన వర్షం - రైతన్నల హర్షం

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో రెండురోజులుగా చెదురుమదురు వర్షాలు కురవడంతో ఎండిపోయే దశకు చేరిన పంటలకు ఊపిరి పోసింది. దీంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకే సోయా, వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోయాయి. రెండురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమై, కాలనీల్లో వర్షపునీరు వరద పారింది. కాలనీల రోడ్ల వెంబడి, డ్రైనేజీలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. కొన్నిచోట్ల విద్యుత్ సరఫరాకు కొంతవరకు అంతరాయం ఏర్పడింది. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. మరింత వర్షం కురిస్తే చెరువులు, కుంటలు నిండి, భూగర్భ జలాలు వృద్ధిచెందుతాయని రైతులు పేర్కొంటున్నారు.

భీమ్‌గల్‌లో 6.6 మిల్లీమీటర్ల వర్షపాతం

భీమ్‌గల్: మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో శనివారం ఉదయం ఎనిమిది గంటల వరకు 6.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ బావయ్య తెలిపారు. రెండు రోజులుగా వర్షం కురుస్తుండడంతో వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. శనివారం ఉదయం చిరుజల్లులతో ప్రారంభమై భారీ వర్షం కురిసింది.

బ్యాంక్ రుణాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

● వీవోఏల సమావేశంలో డీపీఎం నీలిమ



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం నీలిమ

భీమ్‌గల్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు బ్యాంక్ రుణాలను సక్రమంగా చెల్లించి, కొత్త రుణాలను పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని బ్యాంక్ లింకేజీ డీపీఎం నీలిమా అన్నారు. భీమ్‌గల్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శనివారం వీవోఏల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని సంఘాల సభ్యులు రుణాలను సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికిగానూ 24 కోట్ల రూపాయలను సీసీఎల్ కింద అందజేయడం జరిగిందన్నారు. సక్రమంగా రుణాలు చెల్లించిన వారు మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా దక్కన్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గంగాధర్ మాట్లాడుతూ, మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఎవరికి ఎంత రుణం అవసరమైతే అంతే తీసుకుని రుణాలను తిరిగి సక్రమంగా చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం పద్మయ్య, ప్రసాద్, రామన్నపేట్ డీజీబీ మేనేజర్ దామోదర్‌రెడ్డి, సీనియర్ సీసీ కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, రఘుపతి, సాయిలు, భాస్కర్, వీవోఏలు పాల్గొన్నారు.

‘మీజిల్స్, రూబెల్లా నివారణ టీకాలు తప్పనిసరి వేయించాలి’



చిట్టాపూర్‌లో టీకా నిర్వహణను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ నర్సు



కమ్మర్‌పల్లిలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

బాల్కొండ: మీజిల్స్ రూబెల్లా నివారణ కోసం ప్రభుత్వం చేపడుతున్న టీకాల నిర్వహణ బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం కొనసాగింది. మండలంలోని చిట్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ తలారి నర్సు, బాల్కొండ అంబేద్కర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఉపసర్పంచ్ లావణ్య, కిసాన్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో హెల్త్ సూపర్‌వైజర్ టీకాల నిర్వహణను పర్యవేక్షించారు. తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్ల వయసులోపు పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలని సూచించారు. ఉచితంగా పాఠశాలల్లో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ టీకాలను వేస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు మోహన్, రఘు, ఏఎన్ఎం విమల, ఆశా వర్కర్లు సునీత, జ్యోతి, విజయ, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని కమ్మర్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు నరసింహారెడ్డి అన్నారు. స్థానిక శ్రీవిద్యాసాయి ఉన్నత పాఠశాలలో సుమారు ఆరొందలమంది విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ టీకాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి, హెచ్ఎం సుంకరి నరేష్, పీహెచ్ఎన్ శైజద్ సుల్తాన్, హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, హెల్త్ అసిస్టెంట్ రాజమణి, గోదావరి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నాగాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం రూబెల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ లంబడి శంకర్‌నాయక్ ప్రారంభించారు. హెచ్ఎం డీఎల్ఎన్. చారి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని గ్రామాల పాఠశాలల్లో ఎంఆర్ టీకాల కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం వేల్పూర్ ఎస్సీ గురుకుల పాఠశాల, మోతె గ్రామ పాఠశాలల్లో మీజిల్స్, రూబెల్లా వ్యాధి నివారణ టీకాలను విద్యార్థులకు వేశారు. వేల్పూర్ ఎస్సీ గురుకుల పాఠశాలలో పీహెచ్‌సీ డాక్టర్ అశోక్ ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎంలు గోదావరి, హరీష్‌కుమార్, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

భీమ్‌గల్: మండల కేంద్రంలోని నందిగల్లీ శివాజీ విగ్రహం వద్ద కల్వర్టు నిర్మాణానికి సర్పంచ్ రవినాయక్ శనివారం భూమిపూజ నిర్వహించారు. 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కల్వర్టు నిర్మాణానికి లక్ష రూపాయల మంజూరు జరిగిందని సర్పంచ్ తెలిపారు. శివాజీ విగ్రహం వద్ద కల్వర్టు లేకపోవడంతో గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నందిగల్లీ ప్రజల వినతి మేరకు కల్వర్టు నిర్మాణానికి లక్ష రూపాయలు మంజూరు జరిగిందన్నారు. వార్డు సభ్యులు గంగామణి, తోట సతీష్, మూత లింబాద్రి, నందిగల్లీ పెద్దలు పాల్గొన్నారు.



భీమ్‌గల్ నందిగల్లీలో కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ రవినాయక్

‘గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి’



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కిషన్

వేల్పూర్: గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ కర్తన్ కిషన్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మండల వినాయక చవితి మండళ్ల శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, వినాయకచవితి ఉత్సవాల్లో ఎటువంటి అల్లర్లు, ఆటంకాలు జరుగకుండా శాంతి కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలన్నారు. ఆయా వినాయక మండపాల వివరాలను తెలియజేస్తూ, వాటి రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను వివరించాలన్నారు. మండపాల వద్ద రాత్రిపూట నిర్వాహకులు, యువకులు ఉండాలని సూచించారు. వినాయకుని ప్రతిష్ఠించిన నాటినుంచి నిమజ్జనం వరకు ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఎస్ఐ కృష్ణ, సర్పంచ్ నీరడి భాగ్య, వీడీసీ చైర్మన్ మొండి అశోక్, వీడీసీ సభ్యులు, వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మెండోర: గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మెండోర ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, యువజన సంఘ సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు పోలీస్ స్టేషన్ ద్వారా అనుమతి తీసుకోవాలన్నారు. డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు లయన్స్ ఆధ్వర్యంలో సన్మానం



ఫొటోగ్రాఫర్లను సన్మానించిన లయన్స్ సభ్యులు

బాల్కొండ: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బాల్కొండ లయన్స్ క్లబ్ సభ్యులు ఉత్తమ ఫొటోగ్రాఫర్లను శనివారం సన్మానించారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల ఫొటోగ్రాఫర్లు రాజేందర్, హరీష్‌కుమార్, ఎం.శివకుమార్, చారి, వెంకటనర్సయ్యను మండల కేంద్రంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఫొటోగ్రఫీలో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మండల అధ్యక్షుడు పోశెట్టి, ప్రధాన కార్యదర్శి జైడి రాములు, సభ్యులు చాకులింగం, ఓ.రమేష్, రాజేందర్, వెంకటేశ్వర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచార కర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.



రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బఠాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. $-676.76+1237+897.34-?=1294.25$
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore\ ?=169$

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) $-676.76+1237+897.34-?=1294.25$
$\Rightarrow 1457.58-?=1294.25$
$\Rightarrow ?=1457.58-1294.25$
$=163.33$

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
$=919+361=1280$

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
$=105+60+28+29+57+109$
$=388$

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
$=29$

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
$=40.90\%\approx41\%$

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
$=(26+114)-(28+72)$
$=140-100=40$

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
$=84+48+24+23+53+105$
$=337$
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
$=50.29\%$
$\approx50\%$

(11-15) :

11. (2) The number series is as follows:
$3\times2+5=11$
$11\times3-6=$ **27**
$27\times4+7=115$
$115\times5-8=567$
$567\times6+9=3411$

12. (4) The number series is as follows:
$326.34375\div1.5+1.5=219.0625$
$219.0625\div2.5+2.5=90.125$
$90.125\div3.5+3.5=29.25$
$29.25\div4.5+4.5=11$
$11\div5.5+5.5=$ **7.5**

13. (4) The number series is as follows:
$5\times4+3=23$
$7\times3+3=24$
$9\times2+3=$ **21**
$11\times1+3=14$


14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 **200**
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe $=x$
$\therefore$ No. of empty pipe $=8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel $=x$ c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఒఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఒఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఒఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఒఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

'కేంద్రం ఉపాధి కల్పనను ప్రోత్సహిస్తోంది'



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్

పెద్దబజార్: త్వరలో దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు నైపుణ్య అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నామని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 12వేల కోట్లతో ప్రత్యేకంగా నైపుణ్య అభివృద్ధి శాఖలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేంద్రకార్మిక ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని హరిచరణ్ మార్వాడి హిందీ విద్యాలయంలో నిర్వహించిన జాబ్‌మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇప్పటి వరకు 830 జాబ్‌మేళాలను నిర్వహించామని తెలంగాణలో ఇది ఆరవ జాబ్‌మేళా అని చెప్పారు. రానున్న రోజుల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో జాబ్‌మేళాను నిర్వహిస్తామని కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు ఉద్యోగాలు కల్పించి దేశంలో నిరుద్యోగాన్ని తగ్గిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, హాస్పిటాలిటీ, టూరిజమ్, మ్యాను ఫ్యాక్చరింగ్ తదితర కంపెనీలు జాబ్‌మేళాకు ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రధాని మోదీ ఐటీఐలను ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారని ఐటీఐల ఏర్పాటుకు ముందుకొస్తే ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పారు. ప్రతి జిల్లాలో మూడు ఐటీఐలను కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కోరానని అన్నారు. రానున్న రోజుల్లో భవన నిర్మాణ రంగంలో 80లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ కౌశల్ యోజన పథకం కింద తెలంగాణకు 350 కోట్లు మంజూరు చేశామన్నారు. దేశంలో 100 అత్యుత్తమ డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేయ బోనున్నట్లు తెలిపారు. అందులో తెలంగాణలో మూడు శిక్షణ కేంద్రాలను ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ సమస్య పెరగకుండా ఉండటానికి ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌లను బలోపేతం చేస్తామన్నారు. దేశ వ్యాప్తంగా 893 ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌లు ఉన్నాయని తెలంగాణలో వరంగల్, కరీం నగర్‌లో త్వరలో మోడల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ యెండల లక్ష్మీనారాయణ, ఆనంద్ రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త, లోక భూపతిరెడ్డి, సుగుణ, గీతారెడ్డి, ఆలూరు గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం రావడం ఆనందంగా ఉంది..



కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళా బాగుంది. తనలాంటి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. జీ4 ఎస్‌లో అవకాశం లభించడం ఆనందంగా ఉంది. **-శ్రీకాంత్, నిజామాబాద్**

జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయం..



నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయం. జాబ్‌మేళాలో నేను ఎంపిక కావడం సంతోషంగా ఉంది. **-అర్జున్, జన్నెపల్లి**

జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని హరిచరణ్ మార్వాడి హిందీ విద్యాలయంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించింది. ఈ మేళాకు భారీగా రెండు జిల్లాల నుంచి నిరుద్యోగులు తరలివచ్చి మేళాలో నమోదు చేసుకున్నారు. వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ మేళాలో మొత్తం 47 కంపెనీలు తమ స్టాళ్లను ఏర్పాటు చేసి ఇంటర్వ్యూలను నిర్వహించారు. వీరితో పాటు నగరంలోని ఏడు బ్యాంకులు కూడా స్టాళ్లను ఏర్పాటు చేశాయి. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కింద ఎలాంటి రుణాలు ముద్ర కింద ఇస్తున్నారో వారు వివరించారు. టెన్త్, ఇంటర్మీడియెట్ ఒక గ్రూప్‌గా, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ మరోక గ్రూప్‌గా ఈ ఇంటర్వ్యూలను కండక్ట్ చేశారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో 3100 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో 1364 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు లభించాయి. మిగతా వారికి ఉన్న విద్యార్హతలకు అనుగుణంగా వివిధ రంగాల్లో స్కిల్‌డెవలప్‌మెంట్ కింద శిక్షణ ఇవ్వనున్నారు. వీరి వివరాలన్నీ ఎన్‌సీఎస్ పోర్టల్‌లో నమోదు చేశారు. జిల్లాలో వర్షం పడుతున్నా ఈ జాబ్‌మేళాకు అనూహ్య స్పందన వచ్చినట్లు కార్మిక శాఖ అధికారులు తెలిపారు.



జాబ్‌మేళాకు తరలివచ్చిన నిరుద్యోగులు

ఇలాంటి జాబ్‌మేళాలను మరికొన్నింటిని ఏర్పాటు చేయాలి..



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం బాగుంది. ఈ జాబ్‌మేళా ద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయి. తనకు ఫ్లిప్‌కార్ట్‌లో ఉద్యోగం రావడం ఆనందంగా ఉంది. ఇలాంటి జాబ్‌మేళాలను మరికొన్నింటిని ఏర్పాటు చేయాలి.

-బాల్‌రాజ్, నిజామాబాద్

'కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్ర'



మాట్లాడుతున్న మంత్రి పోచారం

కోటగిరి: లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసేందుకు వేలకోట్ల రూపాయలతో తలపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట పనులను అడ్డుకునేందుకు కాంగ్రెస్‌పార్టీ కుట్రపన్నిందని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని అడ్కాస్ పల్లి లింగమయ్య ఆలయం వద్ద 50లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంటురోడ్డును శనివారం రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకుల వ్యవహారశైలిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్‌పార్టీ 119కేసులు పెట్టిందన్నారు. గుండ్లపోచమ్మ బ్యారేజ్ కోసం 4610ఎకరాలు అవసరం కాగా అక్కడ రైతులు 4500ఎకరాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాళేశ్వరం ప్రాజెక్ట పనులు వచ్చే ఏడాదికల్లా పూర్తవడం ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట కోసం ఢిల్లీలో అటవీశాఖ అనుమతులు లభించాయన్నారు. పర్యావరణ అనుమతులు మాత్రమే రావాల్సి ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట అనుమతులపై ఈ నెల 22నుంచి ఢిల్లీ బృందం క్షేత్రస్థాయి సందర్శన చేయనుందన్నారు. ఈ నెల22వ తేదీన నిజామాబాద్ జిల్లా, 23న కామారెడ్డి జిల్లా, 27న సిరిసిల్లజిల్లా ప్రాంతాలలో ఈ బృందం విచారిస్తుందన్నారు. ఢిల్లీ బృందానికి కాళేశ్వరం ప్రాజెక్టును వివరించేందుకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన సూచించారు. ఏఎంసీ చైర్మన్ శంకర్‌పటేల్, జడ్పీటీసీ శంకర్, ఎంపీపీ సులోచన, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు మహేష్, లక్ష్మీబాయిదేశ్‌ముఖ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, శివరాజ్‌దేశాయ్, గంగాధర్ రావు దేశాయ్, బీర్కూర్‌గంగాధర్, కృష్ణారెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ సబ్‌జూనియర్ పోటీలకు మోడల్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

డిచ్‌పల్లి: ఈనెల 17న ఆర్మూర్‌లో జరిగిన అండర్-16 సాఫ్ట్‌బాల్ పోటీలో భాగంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థుల్లో బన్సిలాల్, సాయికిరణ్, సంజీవ్‌నాయక్, విష్ణులు ఉన్నారని అన్నారు. ఈనెల 19 నుంచి 21 వరకు రాష్ట్రస్థాయి పోటీలు వరంగల్‌లో జరుగుతాయని గణేష్‌కుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పీడీ సంజీవ్, ప్రిన్సిపాల్ గణేష్ కుమార్, పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

'జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా'



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి



ఫొటోగ్రాఫర్లతో ఇన్‌చార్జి కలెక్టర్, నగర మేయర్

● ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో ఇన్‌చార్జి కలెక్టర్, నగర మేయర్

నిజామాబాద్ అర్బన్: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, నగర మేయర్ ఆకుల సుజాత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డుల విషయంలో తనవంతు కృషి చేస్తానని రవీందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ పాత్ర అమోఘమని నగర మేయర్ ఆకుల సుజాత అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫొటో ఎగ్జిబిషన్‌లో మొదటి బహుమతి సాక్షి ఫొటోగ్రాఫర్ రాజ్‌కుమార్, రెండో బహుమతి రవీందర్, మూడో బహుమతి 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్ రతన్‌లు గెలుచుకొనగా వారికి బహుమతులు అందజేశారు. సమాచార శాఖ డీడీ ముర్తుజా, జర్నలిస్టు సంఘాల నాయకులు బాలార్జున్‌గౌడ్, జమాల్‌పూర్ గణేష్, గంగాదాస్, రాజేష్, ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ గోవింద్‌రాజు, వేణుగోపాల్, రమణ, బాలరాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి'

నిజామాబాద్ కల్చరల్: విద్యార్థులు విజ్ఞాన ఫలాలను అందిపుచ్చుకోవాలని విజ్ఞాన భారతి సమన్వ యకర్త మల్లిభట్ల శ్రీపాదశర్మ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన భారతి అన్వేషిక స్కిల్ టెస్ట్ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తిని కల్పించడానికి అన్వేషిక స్కిల్ టెస్ట్‌లను నిర్వ హించనున్నామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ప్రయోగాలు చేసే నైపుణ్య పరీక్షలు నిర్వహించి జాతీయస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దిలిప్, రాజశేఖర్, పోచన్న, గంగాప్రకాష్, గంగాధర్, రామకృష్ణ పాల్గొన్నారు.

బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి కమిటీ సమావేశం



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీపీ, పాల్గొన్న మైనార్టీ ప్రతినిధులు

ఖిల్లా: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని మైనార్టీ నాయకులతో శనివారం శాంతి కమిటీ సమావేశం లిమ్రా గార్డెన్స్‌లో పోలీస్ కమిషనర్ కార్తికేయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాటాడుతూ బక్రీద్ పండుగను ప్రతీ ఒక్కరు వారి వారి కుటుంబ సభ్యులతో చక్కగా నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంచనీయ వదంతులను నమ్మొద్దని అన్నారు. ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న సం బంధిత పోలీస్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ పండుగను అందరూ శాంతియుతంగా నిర్వహించు కోవాలని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డు మరమ్మతులు ఏర్పాటుకు సంబంధిత అధికారులతో చర్చిస్తానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలకు కలుగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. నగర మేయర్ ఆకుల సుజాత మాట్లాడుతూ మున్సిపాలిటీ నుండి అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అన్నా రు. బక్రీద్ పండుగ సందర్భంగ వెలువడే వ్యర్థపదార్థాల కోసం ప్రత్యేకమైన కవర్లు అందజేయనున్నట్లు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు డి.ఆనంద్‌కుమార్, ఎన్.శివకుమార్, కె.మోహన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ సీఐలు, ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు, డిప్యూటీ మేయర్ ఎంఏ ఫయీం, మాజీ డిప్యూటీ మేయర్ మీర్ మజన్‌అలీ, మైనార్టీ ప్రెసిడెంట్లు, మైనార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

'సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను గ్రామగ్రామాన ఏర్పాటు చేయాలి'

ఇందూరు: తెలంగాణ సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహలను గ్రామాలలో, మండల కేంద్రాలలో ఏర్పాటు చేయడానికి గౌడ కులస్థులు చర్యలు తీసుకోవాలని సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చెరుకు లక్ష్మణ్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్ధార్ సర్వాయి పాపన్న మహరాజ్ జయంతి ఉత్సవాలకు విచ్చేసిన వివిధ మండలాల గౌడ సంఘాలకు, కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ కులంలోని నిరుపెద కుటుంబంలో జన్మించిన సర్వాయి పాపన్న అనాడు అరచకాలను ఎదురించి గోల్కోండ ఖిల్లాను జయించారన్నారు. సర్వాయి పాపన్న విగ్రహాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని కోరారు. జాతి ఔన్న త్యాన్ని భావితరాలకు తెలియజెప్పడానికి ఆయన చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. త్వరలో జిల్లా స్థాయి పూర్తి కమిటీని నియమించామన్నారు. ప్రతీ గౌడ కులస్థులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రతినిధులు పరుషగౌడ్, శ్యాంసుందర్ గౌడ్, శ్రీనివాస గౌడ్, రాజాగౌడ్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కత్తిపోట్లకు గురైన వ్యక్తిని పరామర్శించిన బీజేపీ పక్షనేత

పెద్దబజార్: నవీపేట మండలం నీల గ్రామంలో ఇటీవల కత్తిపోట్లకు గురై హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాస్కర్ సాయిలును శనివారం బీజేపీ శాసన సభపక్షనేత కిషన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్సలను అందించాలని వైద్యులను సూచించారు.

నీలకంఠేశ్వరుడిని దర్శించుకున్న హైకోర్టు సీనియర్ జస్టిస్



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: ప్రసిద్ధ శైవ క్షేత్ర మైన నీలకంఠేశ్వరుని శనివారం హైకోర్టు సీనియర్ జస్టిస్ రామసుబ్రహ్మణ్యన్, హైకోర్టు జస్టిస్ ఏ.శంకర్ నారాయణలు దర్శిం చుకున్నారు. ఆలయంలోని నీలకంఠుడిని జస్టిస్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సుహాస్‌షాకాయి, సహాయ అర్చకులు మకరంద్ షాకాయిలు జస్టిస్‌ల గోత్రనామాలతో పూజలు జరిపారు. ఆలయంలో జరిగిన పూజల్లో ప్రిన్సిపాల్ నిజామాబాద్ జిల్లా జడ్జి కె.సృజన, ఆదిలాబాద్ జిల్లా జడ్జి అరుణ సారిక పాల్గన్నారు. అనంతరం జస్టిస్‌లకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జస్టిస్‌లు శుక్రవారం ఎస్సారెస్పీ పోచంపాడ్ రామ లింగేశ్వర ఆలయంను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నీలేష్‌కులకర్ణి, శేఖర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల న్యాయమూర్తులు పాల్గొన్నారు.

22న ప్రపంచ జానపద ఉత్సవాలు

నిజామాబాద్ అర్బన్: ప్రపంచ జానపద ఉత్సవాలను ఈ నెల 22న జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులు మహ్మద్ ముర్తుజా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని జానపద కళాకారులు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన కోరారు.

ఉద్యమకారుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయాలి

◆ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌రెడ్డి

నిజామాబాద్ కల్చరల్: తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమ బిడ్డల కోసం ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జరిగిన ఉద్యమ కారుల ఆత్మీయ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను వారి భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని ఉద్యమాకరులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజు, శివఠాకూర్, శివకుమార్, సాయిబాబా, విజయ్, ఉమా, వీరప్రసాద్, జావెద్, సంతోష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'



వినతిపత్రం అందజేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఇందూరు: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించేందుకు 341 ఆర్టికల్‌ను సవరణ చేపట్టి బీజేపీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణికుంట నాంపల్లి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయకు తెలంగాణ ఎం ఆర్‌పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాంపల్లి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం రాజ్యాంగబద్దంగా న్యాయమైనదని జస్టిస్ రామచంద్రరాజు కమిషన్, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్‌లు నివేదించాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మూడు సార్లు, తెలంగాణ రాష్ట్రంలో ఒకసారి శాసన సభలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. ఉషామెహ్రా కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి 341 ఆర్టికల్‌ను సవరణ చేసి రాష్ట్రాలకు అధికారం ఇవ్వాలని సూ చించిందన్నారు. నివేదిక అందజేసి 10 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసినప్పుడు అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలో ఉన్నందున వెంటనే వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలన్నారు. రాష్ట్రాలు తమ మద్దతును తెలుపుతున్నప్పటికీ కేంద్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రరాంచందర్, సురేష్, రవి, కుమార్, రవీందర్, మోహన్, పోశెట్టి, రాకేష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన యాగం

నిజామాబాద్ కల్చరల్: నగరంలోని బ్రహ్మపురి చక్రంగుడిలో శనివారం భక్తిశ్రద్ధలతో సుదర్శన యాగాన్ని నిర్వహించారు. వేద పండితులు హయగ్రీవాచార్యులు, భార్గవాచార్యులు వేదమంత్రోచ్ఛరణల మధ్య అర్చకుడు కందాళై నర్సింహామూర్తి సుదర్శన కృతిని చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జుగల్ కిశోర్‌పాండే, వేణు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రిమాండ్, బెయిల్ విధి విధానాల చట్టాలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ కార్తికేయ

ఖిల్లా: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పోలీస్ సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌లకు నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి.వైజయంతి ఆదేశాల మేరకు శనివారం కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రిమాండ్, బెయిల్ మంజూరు నిరాకరణ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రిమాండ్, బెయిల్ మంజూరు, నిరాకరణ నూతన మార్పులు చేర్పులపై, ముందస్తు బెయిల్, క్యాన్సలైజేషన్ ఆఫ్ బెయిల్, అనుసరించవల్సిన నూతన పద్ధతులు పాటించాలని, ఫిర్యాదుదారునికి సరైన న్యాయం చేసి నేరస్తులకు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలని, కేసుల నిర్వహణలో కాలయాపనకు అవకాశం ఇవ్వరాదని అన్నారు. ఈ అవగాహన సదస్సులో కొత్త గూడెం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.వెంకటేశ్వర్లు శిక్షణ తరగతులకు లెక్చరర్‌గా హాజరై దీనికోసం నూతనంగా బెయిల్ మంజూరు నిరాకరణ, అరెస్టు విధానం గురించి తెలియజేశారు. బెయిల్‌పై ఉన్న ఇంక బెయిల్ క్యాన్సల్ అవసరం చేసే విధానం గురించి వివరించారు. సెక్షన్ 41ఏ సీఆర్‌పీసీ, కొత్త అమెండ్‌మెంట్, స్పెషల్ యాక్ట్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్, బోధన్ ఏసీపీలు శివ కుమార్, మోహన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల సీఐలు, ఎస్సైలు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శశికిరణ్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ డి.మధుసూదన్‌రావు, రత్నాకర్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేరి రమేష్, ఆవుల అశోక్, అమృత రావు, మోహన్‌రావు కులకర్ణి, పోశెట్టి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, జియారాం నాయక్, వి.శ్రీనయ్య, హరికృష్ణ, ప్రవీణ్‌నాయక్, జి.రమణి, ఎం.రజిని, ఎండీ రహీమొద్దీన్, డి.వీరయ్య, ఎల్.కిషన్‌లు పాల్గొన్నారు.

ఆర్‌సీవో కార్యాలయం ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ ధర్నా

డిచ్‌పల్లి: టీఆర్‌ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శనివారం ధర్మారం ఆర్‌సీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రతినిధి పెద్దిసూరి మాట్లాడుతూ ప్రభుత్వం నామ మాత్రంగా గురుకుల పాఠశాలలను అద్దె భవనాల్లో ఏర్పాటు చేసి చేతులు దులుపుకుందని ప్రభుత్వం వెం టనే సొంత భవనాలను గురుకులాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న గురుకుల అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పేర్కొన్నారు.

ఇంటర్వ్యూ

4లక్షల 78 వేల 960 మొక్కలు నాటించాం



శ్రీనివాసరావు, ఎంపీడీవో, సిరికొండ

ఆంధ్రజ్యోతి: హరితహారంలో మండలంలో లక్ష్యాన్ని పూర్తి చేశారా?

ఎంపీడీవో: హరితహారం కార్యక్రమంలో ప్రభుత్వం మండలంలో పది లక్షల 16 వేల 170 మొక్కలు నాటించాలని లక్ష్యంగా నిర్దేశించింది. ఇందులో 4లక్షల 78 వేల 960 మొక్కలు నాటించాము.

ఆంధ్రజ్యోతి: టేకు స్టంపులు ఎన్ని నాటించారు?

ఎంపీడీవో: ప్రభుత్వం మండలానికి 511065 టేకు స్టంపులు నాటించాలని లక్ష్యం కాగా మనకు కేవలం లక్ష పైచిలుకు స్టంపులు మాత్రమే పంపించారు. ఇందులో 1.09 స్టంపులు రైతులచే నాటించాము.

ఆంధ్రజ్యోతి: బండ్ ప్లాంటేషన్‌లో ఎన్ని మొక్కలు నాటారు?

ఎంపీడీవో: 61వేల 70 వేలు నాటించాలని లక్ష్యాన్ని నిర్దేశించగా 52వేల నాలుగు వందల మొక్కలు నాటించాము.

ఆంధ్రజ్యోతి: పండ్ల మొక్కలు ఎన్ని నాటించారు?

ఎంపీడీవో: ప్రతీ ఇంటికి మామిడి, జామ, ఉసిరి తదితర ఫలాలను ఇచ్చే మొక్కలను పంపిణీ చేశాము. 73715 మొక్కలు అందించాలని లక్ష్యంగా పెట్టుకోగా తాము తొంబైవేల మొక్కలను పంపిణీ చేశాము.

ఆంధ్రజ్యోతి: ఈత మొక్కలను ఎన్ని నాటారు?

ఎంపీడీవో: పదహారు చురువు కట్టలపై 5500 ఈత చెట్టను నాటించాము. గీత కార్మికులు ఏర్పాటు చేసుకున్న సోసైటీల వారు చూపించిన 71 ఎకరాల్లో ఈత చెట్లు నాటించాము. **- సిరికొండ**

నాల్గో రోజూ పోస్టల్ సిబ్బంది సమ్మె

నిజామాబాద్ రూరల్: సమస్యల సాధన కోసం నాలుగు రోజులుగా పోస్టల్ సిబ్బంది స మ్మెలో ఉండటంతో పెన్షన్‌దారులు ఆందోళన చెందుతున్నారు. రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పోస్టల్ సిబ్బంది వృద్దాప్య, వితంతు, బీడీ, వికలాంగుల పెన్షన్‌లను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచుతున్నారు. గూపన్‌పల్లి, ముబారక్‌నగర్, ఖానాపూర్, మల్కాపూర్-ఎ, గుండారం, సారంగపూర్ గ్రామాల్లో పెన్షన్‌కోసం వృద్దు మహిళలు, వితంతులు, వికలాంగులు పెన్షన్‌కోసం ఎదురుచూస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లోనే గ్రామ కార్యదర్శులు, కారోబార్లో విధులు సాగిస్తుండటంతో ఇదే ప్రదేశాల్లో పోస్టల్ సిబ్బంది పెన్షన్లను పంచుతున్నారు.

ఘనంగా శీలతీర్థ శ్రీనివాస పుణ్యక్షేత్రంలో ఉత్సవాలు

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామంలో గల శీలతీర్థ శ్రీనివాస పుణ్యక్షేత్రంలో శనివారం ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున నుంచి భక్తులు కొండపై చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దీనికి ముందు భక్తులు స్వామివారిని పల్లకిలో ఊరేగించారు. అనంతరం ఆలయంలో శ్రీదండి చిన్నజీయర్ స్వామి శిష్యుడు దేవానందస్వామి భక్తులకు భక్తిప్రవచనలు చేశారు. దేవున్ని పూజించినప్పుడే ప్రతీ ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత ఏడాది నుంచి ఈ ఆలయంలో ప్రతీ శనివారం శీలతీర్థ శ్రీనివాస పుణ్యక్షేత్రంలో ఆలయ కమిటీ, వీడీసీ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ రాజశేఖర్, ఉపసర్పంచ్ బాస్కర్, ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్‌గౌడ్, వీడీసీ చైర్మన్ జానకీరాం, ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



స్వామి వారిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

వివాదాస్పద భూమిపై ప్రజలతో మాట్లాడిన ఆర్డీవో

సిరికొండ: వివాదాస్పద భూమిపై కొండాపూర్ గ్రామంలో నిజామాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్‌కుమార్ శనివారం ప్రజలతో మాట్లాడారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొండాపూర్ గ్రామంలో గల గుర్జు గడ్డ భూమి విషయంలో గిరి జనులు-మైనారిటీ ప్రజల మధ్య వివాదం ఏర్పడింది. గ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిన రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి భూమిని కెటాయించాలని కోరుతూ సర్పంచ్ రమేష్, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు ఇప్పటికే సిరికొండ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని ఇచ్చి యున్నారు. ఈ భూమి వివాదాస్పదం కావడంతో ఆర్డీవో వినోద్‌కుమార్ శనివారం గ్రామానికి వచ్చి అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడారు. గిరిజనులు, మైనారిటీలు, గ్రామస్థులు, సర్పంచ్ రమేష్ గ్రామస్థులు ట్యాంకు నిర్మాణానికి ఈ భూమిని కెటాయించాలని తమ వాదన వినిపించారు. ఆర్డీవో మాట్లాడుతూ రికార్డులు అన్ని పరిశీలించి ఎవరికీ ఇబ్బంది రాకుండా సమస్యను పరిష్కారం చేస్తానని ఆర్డీవో గ్రామస్థులకు చెప్పారు. ఆర్డీవో వెంట జిల్లా పంచాయతీ అధికారి కృష్ణమూర్తి, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవి, పంచాయతీ కార్యదర్శి సాగర్ గౌడ్, వీఆర్‌వో నర్సయ్య తదితరులు ఉన్నారు.



కొండాపూర్‌లో మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్‌కుమార్

మంత్రిని కలిసిన లక్ష్మాపూర్ గ్రామస్థులు

జక్రాన్‌పల్లి: దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని లక్ష్మాపూర్ గ్రామస్థులు కలిశారు. శనివారం నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని లక్ష్మాపూర్ గ్రామస్థులు కలిసి శివలింగ ఆలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని గ్రామస్థులు తెలిపారు. దీనికి ముందు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌ను గ్రామస్థులు కలిసి శివలింగ ఆలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని విన్నవించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ఎండోమెంట్ ద్వారా ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మంత్రి, ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉపసర్పంచ్ ముత్తెన్న, నాయకులు గాజుల నర్సయ్య, కైలాష్‌నాయక్, మాజీ సర్పంచ్ చిలుక ముత్తెన్న ఉన్నారు.

'గ్రామానికి ఒకే గణపతిని ఏర్పాటు చేసుకోవాలి'

డిచ్‌పల్లి: అనుమతి లేనిది డీజేలు ఏర్పాటు చేయరాదని ప్రతీ గ్రామంలో ఒకే గణపతిని ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై నరేందర్ రెడ్డి సూచించారు. శనివారం డిచ్‌పల్లి మం డల కేంద్రంలో గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు శాంతి కమిటీ సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో వీధి కో వినాయకుడిని ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని గ్రామానికి ఒకే వినాయకుడిని ఏర్పాటు చేసుకొని మంచి పూజలు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా పోలీసుల అనుమతి లేకుండా గ్రామాల్లో లైడ్ స్పీకర్లు, డీజేలు ఏర్పాటు చేసుకోరాదని, అనుమతి లేకుండా డీజేలను ఏర్పాటు చేస్తే సీజ్ చేయడంతో పాటు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందిర, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం: ఎమ్మెల్సీ వీజీ గౌడ్

డిచ్‌పల్లి: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్సీ వి.గంగాధర్ గౌడ్ అన్నారు. శనివారం ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో మండల స్థాయి పైకా అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను జెండా ఆవిష్కరించి ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక వాతావరణలో నిర్వహించుకోవాలని గ్రామీణ క్రీడాకారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని క్రీడలను క్రీడాకారులందరూ సద్వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్ ఎంతగానో ఆకట్టుకుంది. మార్చ్‌ఫాస్ట్‌లో ప్రతిభచూపిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి ఇందిర, టీఆర్‌ఎస్ ప్రతినిధులు బాజిరెడ్డి జగన్, కృష్ణ, నర్సయ్య, సర్పంచులు పాశం కుమార్, శేఖర్, ఎంఈవో అబ్బ స్వామి, పాఠశాల హెచ్‌ఎం సూర్యనారాయణ, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



ఇందల్వాయిలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ వీజీ గౌడ్

ఉపాధ్యాయులకు అవమానం

మహోన్నత ఆశయంతో ప్రారంభిం చిన క్రీడా పోటీలు కేవలం గులాబీ పార్టీ నాయకులను స్టేజీపైకి పిలిచి మిగతా మహిళా ఉపాధ్యాయులను మండల స్థాయి అధికారులను ఆహ్వానం లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్త మవుతున్నాయి. ఒక దశలో పాఠశాల ఎంఈవో అబ్బ స్వామి, పాఠశాల హెచ్‌ఎం సూర్యనారాయణ, మహిళా ఉపాధ్యాయులకు కుర్చీలు వేయకుండా సర్పంచుల భర్తలకు స్టేజీపైకి పిలిచి కార్యక్రమాన్ని కొనసాగించడంపై పెదవి విరుస్తున్నారు. మండల స్థాయి క్రీడాపోటీలో రాజకీయ నాయకుల జోక్యం ఏంటని ఉపాధ్యాయులు ప్రశ్నించడం గమనించదగ్గ విషయం.

సాయిబాబా మందిరంలో

ధ్యాన మందిర నిర్మాణం

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాంగ్రా గ్రామ పంచాయతీ పరిధిలోని మాధవనగర్ సాయిబాబా మందిరం ఆవరణలో ధ్యాన మందిర నిర్మానానికి రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ పూజ చేశారు. శనివారం సాయంత్రం మందిర నిర్మానానికి డీఎస్ కొబ్బరికాయలు కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. బాబా ఆలయ అభివృద్ధిలో భాగంగా ధ్యాన మందిరం నిర్మించేందుకు ఎంపీ నిధుల్లోంచి డీఎస్ రూ.5 లక్షలు కేటాయించినట్లు ఆలయ మేనేజర్ వి.సుదర్శన్ తెలిపారు..

వరి సాగుపై రైతులకు అవగాహన

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామంలో ఆదర్శ రైతు నిమ్మల గంగారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వరి పంట సాగుపై శనివారం వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. వరిలో నీటి యజమాన్యం, ఆరుతడి పంటలు సాగు విధానంపై రైతులకు వ్యవసాయ కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించారు. పంటలకు సోకే చీడపీడల నివారణపై మందుల పిచికారిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ నవీన్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు తబ్రూన్, వలీ, అన్వర్, ముఖేష్, రైతులు పాల్గొన్నారు.

జగదాంబా గుడి నిర్మాణానికి రూ.8 లక్షలు

సిరికొండ: పెద్ద వాల్గోట్ భ్రమ పరిధిలోని తండాలో జగదాంబా దేవాలయం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ రూ.8 లక్షలు మంజూరు చేసింది. నిధుల మంజూరు పత్రాన్ని దేవాలయ కమిటి సభ్యులు టీడీపీ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి శనివారం ఆలాయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలాయాన్ని నాణ్యతగా నిర్మించుకోవాలని సూచించారు. నర్సారెడ్డి వెంట టీడీపీ మండల అధ్యక్షుడు బండారి నరేష్, వాల్గోట్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆర్‌బీవీ చారి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మాలవత్ చందర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి మాలవత్ వెంకట్‌నాయక్, ఉపాధ్యక్షుడు జగన్ నాయక్, యాదవ్, పీరునాయక్ తదితరులు ఉన్నారు,

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

డిచ్‌పల్లి: ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడకుండా సమాజసేవలో భాగస్వాములు అవుతున్నారు మో డల్ పాఠశాలల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థిని విద్యార్థులు. తమ పాఠశాలను తాము బాగు చేసుకోవాలనే ఉద్ధేశంతో విద్యా ర్థులంతా పాఠశాలకు వెళ్లే దారిలో పెరిగిన తూటి పొదళ్లు, ముళ్లపొదళ్లు శ్రమదానం చేసి చదును చేసుకున్నారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వర్షం సైతం లెక్క చేయకుండా ఈ కార్యక్రమాన్ని చేయడం ప్రశంసనీయమని, విద్యార్థులు చదువుతో పాటు శ్రమదానంలో కూడా రాణించడం అభినందనీయమ ని ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్ అన్నారు.

జోరుగా హుషారుగా

ధర్పల్లి కళాశాలలో ఫ్రెషర్స్ డే

ధర్పల్లి: మండల కేంద్రంలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే జోరుగా హుషారుగా జరిగింది. శనివారం కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంది. ఆద్యాంతం ఉత్సాహభరితంగా జరిగిన ఫ్రెషర్స్‌డే విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపింది. విద్యార్థిని విద్యార్థులు స్టెప్పులతో హోరెత్తించారు. అనంతరం ప్రిన్సిపాల్ రజియా ఉద్దీన్ మాట్లాడుతూ ఇంటర్ విద్య విద్యార్థులకు ఎంతో కీలకమని ఈ దశలోనే విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్ధారించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల ఆటా పాట

దూరవిద్య డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బోధన్‌టౌన్: కాకతీయ యూనివర్సిటీ ద్వారా దూరవిద్య డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయకర్త శ్రీనివాస్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి సెప్టెంబర్ 10న అర్హత పరీక్ష ఉంటుంద న్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు నేరుగా డిగ్రీలోని కోర్సులలో ప్రవేశాలు పొందవచ్చన్నారు.

ఆదర్శ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

రుద్రూరు: మండలం అంబం(ఆర్) ఆదర్శకళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రి న్సిపాల్ నరేందర్ తెలిపారు. హస్టల్ వసతి ఉందని అర్హులైన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపా రు.

ఇంటర్వ్యూ

వంద శాతం పన్నులు వసూళ్లు



సందీప్, పంచాయతీ కార్యదర్శి, తుంగిని

ఆంధ్రజ్యోతి: తుంగిని గ్రామంలో ఇంటి పన్ను,నీటికుళాయి పన్ను వసూళ్లపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారా?

కార్యదర్శి: గత మూడుసంవత్సరాలుగా ఇంటిపన్ను, నీటికుళాయి పన్ను వంద శాతం వసూలవుతున్నాయి.ఈ సంవత్సరం కూడా వందశాతం పన్ను వసూలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ఎంత వరకు చేపట్టారు?

కార్యదర్శి: గ్రామంలో 180ఇళ్లు ఉండగా ప్రతిఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. తుంగిని గ్రామాన్ని వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిన గ్రామంగా ప్రకటించాం.

ఆంధ్రజ్యోతి: గ్రామంలో ఇంకుడు గుంత నిర్మాణం ఎంతశాతం పూర్తి చేశారు?

కార్యదర్శి: గ్రామంలో గతసంవత్సరం ఇంకుడు గుంతల నిర్మాణాన్ని వందశాతం పూర్తి చేశాం. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించడంతో గ్రామంలో భూగర్భజలాల శాతం కూడా పెరిగింది. -నవీపేట

లెన్స్‌స్టోరీ

మురుగుకాలువల నిర్మాణానికి మోక్షమెప్పుడో?



అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ

బోధన్‌టౌన్: బోధన్ మున్సిపాలిటీ ఏర్పడి 60ఏళ్లు గడుస్తున్న ఇంకా కొన్ని చోట్ల మురుగుకాలువకు మోక్షం లభించడంలేదు. కొన్ని వార్డుల్లోని కాలనీలలో మురికి కాలువలు అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. దీంతో దుర్గంధం ఓ వైపు, దోమలు మరో వైపు పురప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా ఇప్పటికైన అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైన ఉంది.

పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటిన ఫొటోగ్రాఫర్లు

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో శనివారం వరల్డ్ ఫొటోగ్రాఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రాఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అలాగే లయన్స్‌క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఎస్సై గోవింద్, ఫొటోగ్రాఫర్లు రవికాంత్, కిరణ్, నరేందర్, శంకర్, సదానంద్, శివ, నారాయణ, ప్రభాకర్, రాములు, అను పమదేవి, లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సంతమార్గం.. ఇక్కట్ల బేరం!

- రహదారిపైనే వారాంతపు సంత
- మౌలిక వసతులు కరువు

జర దేఖో..



రోడ్డుపైనే సంత కొనసాగుతున్న దృశ్యం

కోటగిరి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం వారాంతపు సంతలు మౌలిక సదుపాయలు లేక కొనుగోలుదారులు, వ్యాపారస్తులు అవస్థలు పడుతున్నారు. వ్యాపారులు రోడ్లపైనే సంతను నిర్వహిస్తుండగా కొనుగోలుదారులు సైతం రోడ్లపైనే నిలబడి కూరగాయలు కొనాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షం కురిస్తే తలదాచుకోవడానికి సైతం స్థలం లేకపోవడంతో వారాంతపు సంత నిర్వహించడం వ్యాపారస్తులకు కష్టంగా మారుతోంది. మండలంలో కోటగిరి, పొతంగల్ గ్రామాలలో వారాంతపు సంతలు నిర్వహిస్తున్నారు. వారానికోసారి నిర్వహించే సంతలకు పరిసరా గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు.

కొరవడిన వసతులు..

వారాంతపు సంతల్లో మౌలిక వసతులు కరువయ్యాయి. వారాంతపు సంతల ద్వారా గ్రామ పంచాయతీలు లక్షలాది రూపాయల ఆదాయం ఆర్జిస్తున్న వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. మేజర్ పంచాయతీలైన కోటగిరి, పోతంగల్‌లకు వారపు సంత ద్వారా ఏడాదికి లక్షల్లో ఆదాయం వస్తున్న వారపు సంతలు రహదారిపైనే కొనసాగుతున్నాయి. అటు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో పాటు వ్యాపారులకు అవస్థలు తప్పడం లేదు. పోలీసు అధికారులు సైతం వారంతపు సంతరోజు ట్రాఫిక్ సిబ్బందిని నియమించకపోవడంతో కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాలు సంత నిర్వహణకు అను వైన స్థలాలను గుర్తించి విశాలమైన ప్రాంతంలో సంతలను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.



వయ్యారిబామ మొక్కలను తొలగిస్తున్న దృశ్యం

'కలుపు మొక్కలపై జాగ్రత్తలు తప్పనిసరి'

రుద్రూరు: పంటపొలాల్లో వ్యాప్తిచెందుతన్న వయ్యారిబామ కలుపు మొక్కల నిర్మూలనలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రుద్రూరు వరిచెరకు పరిశోధన కేంద్ర అధిపతి డాక్టర్ జి.శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని పరిశోధన కేంద్రంలో ఆదివారం వయ్యారిబామ కలుపు మొక్కల నివారణపై పరిశోధన కేంద్రంలో విద్యనభ్యసించే విద్యార్థులకు, ఉద్యోగులకు ఆయన అవగాహన కల్పించారు. శాస్త్ర వేత్తలు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఎన్ఐవోస్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి'

ఎడపల్లి: సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే ఐదు గ్రామాలలో ఎన్ఐవోఎస్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని మండల సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ రాజు అన్నారు. శనివారం పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలను గ్రామస్థాయి కోఆర్డినేటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి కోఆర్డినేటర్లు నర్సయ్య, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.



పరీక్షపత్రాలు అందజేస్తున్న దృశ్యం



వర్ధంతి నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులు

శ్రీసంత్‌శిరోమణి సేనా నాయీవర్ధంతి వేడుకలు

కోటగిరి: మండల కేంద్రంలో శనివారం శ్రీసంత్ శిరోమణి సేనానాయీ మహారాజ్ వర్ధంతిని నాయీబ్రాహ్మణులు నిర్వహించారు. మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహారాజ్‌ను స్మృతించుకున్నారు. నాయీబ్రాహ్మణులు తదిత రులు పాల్గొన్నారు.

'విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను చాటి చెప్పాలి'

బోధన్: ప్రతి విద్యార్థిలో ప్రతిభ, నైపుణ్యత దాగి ఉంటాయని వాటిని చాటిచెప్పాలని తద్వారా మంచి గుర్తింపు వస్తుందని విజ్ఞానభారతి జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీపాద్ అన్నారు. శనివారం బోధన్ పట్టణ శివారులోని ఆచన్‌పల్లి ఇందూర్‌మోడల్ స్కూల్‌లో డివిజన్‌లోని 30 ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలలకు చెందిన 200మందికి నైపుణ్యత, సృజనాత్మకత అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా సైన్స్ సబ్జెక్ట్ విజువల్స్‌ను చూపించారు. విజ్ఞానభారతి ప్రతినిధులు రాజశేఖర్, పాఠశాల కరస్పాండెంట్ కొడాలికిషోర్‌కుమార్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

'వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి'

నవీపేట: వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తహ సీల్దార్ అనిల్‌కుమార్ కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన శాంతికమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వినాయక విగ్రహలు బాసర గోదావరికి తరలివెళ్తున్నందున రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. శాంతికమిటీ సమావేశానికి వివిధశాఖల అధికారులు గైర్హాజరు కావడంతో ఈ సమావేశాన్ని వచ్చే మంగళవారం నిర్వహించాలని నిర్ణయించారు. ఎంపీపీ రాజేందర్‌గౌడ్, సర్పంచ్ కపిల, ఉపసర్పంచ్ తెడ్డుపోశెట్టి,ఎంపీటీసీ సూరిబాబు, ఏఎస్సై ఖుద్దుస్, ఎంపీడీవో సాజీద్‌అలీ, ఆర్ఐ.రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నిరసన కార్యక్రమాల పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్‌టౌన్: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం బోధన్‌లో పీడీఎస్‌యూ నాయకులు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఆర్టీసీ బస్సుపాసులు, బస్సు సౌకర్యాలు, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టే నిరసన కార్యక్రమాల పోస్టర్లను ఆవిష్కరించారు. పీడీఎస్‌యూ నాయకులు గౌతంకుమార్ పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో తట్టు, రూబెల్లా వ్యాధి టీకాలు

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని లెర్నర్స్ తదితర పాఠశాలలో శనివారం విద్యార్థులకు తట్టు,రూబెల్లా వ్యాధి నివారణ టీకాలను వేశారు. పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణన్, వైద్యసిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బోధన్ మండలంలో..

బోధన్‌రూరల్: బోధన్‌మండలంలోని ఆచన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాండుఫారం గ్రామంలోని మదర్‌సాలో విద్యార్థులకు తట్టు, రూబెల్లా వ్యాధి టీకాలు వేశారు. సాలూర పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంబికా, హెల్త్ సూపర్‌వైజర్ కరిపెరవీందర్, కిరణ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వర్నిలో..

వర్ని: మండలంలోని లక్ష్మాపూర్, లక్ష్మీసాగర్‌తండాలలో, పలు గ్రామాల్లో శనివారం తట్టు, రూబెల్లా టీకాలను విద్యార్థులకు వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు, సీఆర్పీ సాయిలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష స్వాముల పాదయాత్ర

ఎడపల్లి: శ్రావణమాసం చివరి శనివారాన్ని పురస్కరించుకుని ఎడపల్లి మండలం అంబం గ్రామం నుంచి సారంగపూర్ హనుమాన్ మందిరం వరకు హనుమాన్‌దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. జైతాపూర్, ధర్మారం, ఏఆర్‌పీక్యాంపు, హను మాన్‌దీక్షపరులు పాల్గొన్నారు.

'మండపాల వద్ద సౌకర్యాలు కల్పించాలి'

బోధన్: గణేష్ మండపాల వద్ద సౌకర్యాలు కల్పించాలని బోధన్ మున్సిప ల్ చైర్మన్ ఆనంపల్లిఎల్లమయ్య, కమిషనర్‌స్వామినాయక్‌కు భజరంగ్‌దళ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. భజరంగ్‌దళ్ నాయకులు రాజు, జీవన్‌గౌడ్, సూరి, వినోద్,నాగరాజు, కృష్ణ, ధర్మపురి, తదితరులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో భారీ వర్షం

బోధన్/బోధన్‌టౌన్/బోధన్‌రూరల్/రెంజల్/కోటగిరి/ఎడపల్లి/వర్ని/రుద్రూరు: బోధన్ డివిజన్‌లో శనివారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రివరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురియడంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితులు ఎదుర్కొన్నారు. కుండపోత వర్షం కురియడంతో రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గ్రామాల్లోని చెరువులు, కుంటల్లోకి భారీగా వరదనీరు చేరి జలకళను సంతరించుకున్నాయి. మరో రెండు రోజులు ఇలాగే వర్షాలు కురిస్తే చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్యసమాజ్ గోశాలలో యజ్ఞం

బోధన్‌రూరల్: బోధన్‌పట్టణంలోని శ్రీదయానంద ఆర్యసమాజ్‌గోశాలలో శనివారం పూర్ణాహుతి యజ్ఞకార్యక్రమం నిర్వహించారు. ఆర్యసమాజ్ అధ్యక్షుడు ప్రదీప్‌గుప్త గుమ్ములవెంకట్‌రెడ్డి, దిగంబర్‌పటేల్, శంకర్‌రావుపటేల్, శ్రీనివాస్‌సునీత, తదితరులు పాల్గొన్నారు.

'రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందించాలి'



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

నవీపేట: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు సక్రమంగా సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ అన్నారు. శనివారం నవీపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఆసుపత్రిలో ఉన్న వైద్యుల కొరతను త్వరలో భర్తీ చేస్తామన్నారు. ఆదివారం రోజున కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో పని చేస్తున్న ముగ్గురు కంటిజెన్సీఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని వారికి షోకాజ్‌నోటీసులు జారీ చేయాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. ఎంపీపీ రాజేందర్‌గౌడ్, ఎంపీటీసీ సూరిబాబు, మెడికల్ ఆఫీసర్ ప్రమీద పాల్గొన్నారు.

మున్నూరు కాపు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

నిజామాబాద్ అర్బన్: మున్నూరుకాపు సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో నగరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు సన్మానం చేయనున్నట్లు నగర మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి దారం సాయిలు తెలిపారు. నగరంలోని 16 తర్వాలలో 10 జీపీఏ సాధించిన మున్నూరుకాపు విద్యార్థులకు రూ.10 వేలు, ఉత్తమ జీపీఏ సాధించిన వారికి రూ.5వేలతో పాటు సన్మానం చేస్తామన్నారు. నగరంలోని మున్నూరుకాపు కార్పొరేటర్లను సన్మానిస్తామన్నారు. ప్రగతి నగర్ మున్నూరుకాపు సంఘంలో జరిగే కార్యక్రమానికి నగరంలోని మున్నూరు కాపు కులస్థులు హాజరుకావాలన్నారు.



ఇంట్లోకి చేరిన నీరు





నగరంలో జలమయమైన రహదారుల దృశ్యాలు



ఎన్‌డీసీసీ బ్యాంకు వద్ద..

నగరంలో రోడ్లన్నీ జలమయం

- లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి చేరిన వర్షం నీరు
- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- చెరువును తలపించిన ప్రధాన రోడ్లు

ఇందూరు: నగరంలో కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి రోడ్లన్ని జలమయమయ్యాయి. వర్షం నీరు రోడ్లపై నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నగరంలో వర్షం నీరు ప్రవహించడానికి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో ఒక మోస్తరు కురిసిన వర్షానికే లోతట్టు ప్రాంతాలలో ఇళ్ళలోకి నీరు చేరి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. శనివారం నగరంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కురిసిన వర్షంకు జనజీవనం స్థంబించింది. రోజువారి కార్యకలాపాలపై బయటికి వచ్చిన ప్రజలు ఇళ్ళలోకి వెళ్లడానికి ఇబ్బందులు పడ్డారు. నగరంలోని లోతట్టు ప్రాంతాలైన మాలపల్లి, అర్సపల్లి, ముజాయిద్‌నగర్, శాంతినగర్, కేనాల్‌కట్ట, గౌతంనగర్, అంబేద్కర్ కాలనీ తదితర ప్రాంతాల్లో వర్షంనీరు ఇళ్లలోకి చేరాయి. నిరుపేదలు నివసించే మురికి వాడ లు, మైనార్టీ ప్రాంతాలతో పాటు, ప్రధాన రోడ్లు వాన నీటితో నిండిపోయాయి. రోడ్డు కంటే మురికి కాలువలు ఎత్తుగా ఉండడంతో స్టేషన్‌రోడ్, రాష్ట్రపతి రోడ్, బస్టాండ్‌రోడ్, ఖలీల్‌వాడి తదితర కాలనిలలో రోడ్డుపైనే గంటల తరబడి వర్షంనీరు నిలిచి ఆయా రోడ్లు చెరువులను తలపించాయి. రోడ్లపై జనం నడవడం కష్టంగా తయారయ్యింది. మొకాలు లోతు నీటిలో అవస్థలు పడుతూ మహిళలు, చిన్న పిల్లలనుపట్టుకుని మురికినీటి నుంచి దాటల్సిన పరిస్థితి నెలకోంది. దీనికి తోడు నగరంలోని ప్రదాన రోడ్లపై భూగర్బ మురికి కాలువ కోసం తవ్వి వదిలిన గుంతలు ఉన్నాయి. వాహన దారులు రోడ్లపై ఉన్న గుంతలు తెలియక పోవడంతో అందులో పడి ప్రమాదాల భారిన పడాల్సి వచ్చింది. కోన్ని చోట్ల మురికి కాలువలు ఉన్నప్పటికి ఎప్పుడో దశాబ్దాల క్రితం నిర్మించినవి చిన్నగా ఉండడంతో ఒకే సారి భారి మొత్తంలో వచ్చిన వర్షం నీరు ప్రవహనికి అనువుగా లేవు. దీంతో వర్షం నీరు రోడ్లపై ఎరులై పారింది. ఎల్లమ్మగుట్ట ప్రాంతంలో, కోర్టు రోడ్డు ప్రాంతంలో భారి పైప్‌లైన్‌లు వేయడానికి తవ్వి పూడ్చిన ప్రదేశంలో రోడ్లన్ని బురదమయంగా మారాయి. ఎగుడు దిగుడుగా మారి గుంతలు ఎర్పడడంతో వాహనాల రాకపోకలకు నిలిచి పోయింది. వర్షంనీరు ప్రవాహనికి సరైన ఏర్పాట్లు చేసి నగరంలో రోడ్లపై నీరు నిలువకుండా శివారు కాలనీలలోని లోతట్టు ప్రాంతాలలో మురికి కాలువలు నిర్మించి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇన్‌చార్జి కలెక్టర్‌ను కలిసిన బీజేపీ నాయకులు

నిజామాబాద్ అర్బన్: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ నాయకులు శనివారం ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నిజాం ని యంత్రత్వాన్ని ఎదురించి ఎంతో మంది స్వతంత్ర్యం కోసం అమరులయ్యారని వారి ఆత్మ శాంతికొరకు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. ఉద్యమం సమయంలో కేసీఆర్ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని ఎన్నో ప్రకటనలు చేశారని కానీ అధికారంలోకి వచ్చి మూడేళ్ల అవుతున్నా ఒక్కసారి కూడా అధికారికంగా నిర్వహించలేదన్నారు. ప్రభుత్వం అధికారికంగా విమోచన దినాన్ని నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: రాములవారి జన్మనక్షత్రమైన పున ర్వసును పురస్కరించుకొని సీతారాముల వారి కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. సుభాష్‌నగర్ రామాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై సతీసమేత రాములవారి ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద పండితుల వేదమంత్రోచ్చరణల మధ్య కళ్యాణ వేడుకలను జరిపారు. వేదపండితులు తులసీమురళీధర్ చార్యులు కల్యాణ మంత్రోచ్చరణలు పట్టించగా అర్చకులు కందాళై రాఘవాచా ర్యులు కల్యాణ తంతును నిర్వహించారు. అనంతరం భక్తులు సీతా రాముల వారికి పూలు, పండ్లు, ఒడిబియ్యాన్ని సమర్పించుకున్నారు.

'రసాయన గణపతులు వద్దు.. మట్టి గణపతులే ముద్దు'



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నిజామాబాద్ కల్చరల్: రసాయన పదార్థాలతో తయారు చేసిన గణ పతులను పెట్టవద్దని మట్టితో తయారు చేసిన గణపతులే పెట్టి పూజించాలని గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు వినాయక్‌నగర్‌లో రసాయన గణపతులు వద్దు- మట్టి గణపతులే శ్రేష్టం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు రావుట్ల జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మట్టి గణపతులపై అవగాహన కల్పించడానికి ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నందురెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

23న జనసేనా శిబిరం

నిజామాబాద్ అర్బన్: జనసేనా పార్టీ రాజకీయ శిబిరాన్ని ఈనెల 23న జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్‌లో నిర్వహించనున్నారు. రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలనే అభిలాష ఉన్న మేధావులు, యువతీ యువకులు ఈ శిబిరంలో పాల్గొనాలని జనసేనా అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కున్న వారందరికీ ఈమెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా శిబిరం వివరాలు, సమయాన్ని తెలియజేస్తామని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోనివారు శిబిరం వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

మంచాల జ్ఞానేందర్‌కు సేవా పురస్కారం



సేవా పురస్కారం అందజేస్తున్న దృశ్యం

ఇందూరు: సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న మంచాల జ్ఞానేందర్‌కు ఉత్తమ సేవా పురస్కారం వరించింది. శనివారం హైదరాబాద్‌లో శ్రీసాయిచంద్ర కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగి కార్యక్రమంలో కేంద్ర మంత్రులు హన్స్‌రాజ్ గంగారాం అహిర్, బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా మం చాల జ్ఞానేందర్ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్నవయస్సులోనే పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. స్వర్గరథయాత్ర, మట్టిగణపతుల వితరణ, తదితర సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రజా గాయకుడు గద్దర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేశ వేణు జన్మదిన వేడుకలు

నిజామాబాద్ అర్బన్: నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశవేణు జన్మదినాన్ని శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు తాహెర్ ఆధ్వర్యంలో కేశవేణు కేక్‌కట్ చేయగా పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నగరంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కేశవేణు చేస్తున్న కృషిని అభినందించారు. పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న వేణు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, బంటురాము, ముప్ప గంగారెడ్డి, సుమీర్ అహ్మద్, నగర బీసీసెల్ అధ్యక్షుడు బానోళ్ల నాగరాజు, కేశవమహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

నగరంలోని సుభాష్‌నగర్‌లోగల బాలసదన్‌లో ఉంటున్న విద్యార్థులకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు జన్మదినాన్ని పురస్కరించుకొని బీసీసెల్ నగర అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంతో మంది నిరుపేద విద్యార్థులు చలిలో ఇబ్బంది పడకూడదని ఉద్దేశ్యంతో దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కేశవమహేష్, ఇతర నాయకులు ఉన్నారు.

వైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

- రాజ్యసభ సభ్యుడు డీఎస్

నిజామాబాద్ అర్బన్: వైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఐక్యంగా ఉంటేనే అది సాధ్యమని రాజ్యసభ సభ్యుడు డీఎస్ అన్నారు. శనివారం సాయంత్రం శివాజీనగర్‌లోని మాణిక్‌భవన్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ రెండో అంతస్తును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఆకుల సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులతో తన అనుబంధం ఎప్పటినుంచో కొనసాగుతుందని మాణిక్‌భవన్ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. పాఠశాలను అభివృద్ధి చేసిన తీరు తనను ఆకట్టుకుందన్నారు. వైశ్యులు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. మానిక్‌భవన్‌ను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఆకుల సుజాత, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మురళీగుప్త పాల్గొన్నారు.